మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి: కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి ఆగష్టు 12 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో మంజూరు అయిన అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు.సోమవారం మధ్యాహ్నం కలెక్టర్ ఛాంబర్‌లో మున్సిపాల్ అధికారులు ఇంజనీర్లతో సమీక్ష నిర్వహించారు వనపర్తి జిల్లా మున్సిపాలిటీ లలో టి.యు.ఎఫ్ ఐ.డి.సిఎస్‌డి ఎఫ్ నిధులతో మంజూరు అయిన పనులు ,ప్రస్తుతం పనుల పురోగతి పై మున్సిపాల్ ఇంజనీర్లు మున్సిపాల్ కమిషనర్ తో సమీక్ష నిర్వహించారు.సిసి రోడ్ల డ్రైన్ లు రోడ్లు విస్తరణ నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇప్పటికే పనులు ప్రారంభమైన వాటిని త్వరిగతిన పూర్తి చేసి టెండర్ పూర్తి కాని వారం రోజుల్లో టెండర్ పిలవాలని ఆదేశించారు.శాఖ పరమైన అనుమతులు పొందాల్సిన వాటిని ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించి అనుమతులు తీసుకోవాలని కార్యనిర్వహక ఇంజనీరు పబ్లిక్ హెల్త్ విజయ భాస్కర్ రెడ్డిని ఆదేశించారు. పనులు పెండింగ్ లో పెట్టవద్దని, అదే సమయంలో పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, పబ్లిక్ హెల్త్ కార్యనిర్వహక ఇంజనీరు విజయ భాస్కర్ రెడ్డి, డి.ఈ లు, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, రోడ్లు భవనాల అధికారి తదితరులు పాల్గొన్నారు.



జిల్లా ఉన్నత అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

## ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులు తక్షణమే పరిష్కారం చేయాలి:జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాల ఆగష్టు 12 ప్రభాతవార్త :** ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధికారులకు ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమావేశం హాలు నందు ఏర్పాటు చేసి ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని వివిధ సమస్యలపై వచ్చిన ప్రజా ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కారించాలని, లేనిపక్షంలో వారికి సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం మొత్తం 35 ఫిర్యాదులు అందాయని, వచ్చిన ధరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు.కార్యక్రమంలో అదనపుకలెక్టర్ నర్సింగ్‌రావు,స్పెషల్ డిప్యూటి కలెక్టర్ శ్రీనివాసరావు, ఆర్ డి ఓ రామ్ చందర్, వివిధ శాఖ జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ సంతోష్

## మత్తుకు దూరంగా ఉండాలి

**బాగా చదివి మంచి భవిష్యత్తును ఏర్పరచుకోవాలి**

**నషాముక్త్ భారత్ అభియాన్‌లో కలెక్టర్ విజయేంద్రబోయి**

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 12 ప్రభాతవార్త :** యువత విద్యార్థులు మత్తు పదార్థాలకు, మత్తు మందులకు దూరంగా ఉండాలని మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్రబోయి సూచించారు. నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ప్రారంభించి నాలుగేళ్లు పూర్తయి 5వ ఏటా అడుగెడుతున్న సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ పాఠశాలలు కళాశాలల విద్యార్థులతో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నషా ముక్త్ భారత్ అభియాన్ రాష్ట్ర సమన్వయకర్త డింపుల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించి మంచి భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని ఆకాంక్షించారు. శక్తివంతమైన భారతదేశాన్ని నిర్మించడంలో యువత విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు, అధికారులు యువతతో మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఉమామహేశ్వరరావు, జిల్లా విద్యాధికారి రవిందర్, డిఎస్‌పి వెంకటరాంరెడ్డి, బాలుయాదవ్ బైకాని జిల్లా అధికారులు పాల్గొన్నారు.




ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్, జిల్లా అధికారులు

## ప్రజావాణిపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చెయ్యొద్దు

**వచ్చిన ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించాలి: జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి ప్రతినిధి ఆగష్టు 12 ప్రభాతవార్త :** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు పెండింగ్‌లో లేకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం ప్రజావాణి హాల్లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు రెవెన్యూ యం నగేష్ తో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ప్రజావాణి పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా వచ్చిన ఫిర్యాదులను క్షుణ్ణంగా అధ్యయనం చేసి పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిధంగా రాష్ట్ర అబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి తనకు ప్రజల నుండి వచ్చిన 177 ఫిర్యాదులను ఆయా శాఖలకు పంపించడం జరిగిందని వాటిని రెండు రోజుల్లో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఒక వేళ ఫిర్యాదులు పరిష్కరించలేనివి ఉంటే అట్టి విషయాన్ని సదరు ఫిర్యాదుదారుకు లేఖ ద్వారా తెలియజేయాలని సూచించారు. సోమవారం ప్రజావాణిలో మొత్తం 60 ఫిర్యాదులు వచ్చాయి, ఆగష్టు 20 నుండి ఎస్.ఎస్.ఆర్ ప్రారంభం అవుతుందని, ఓటరు నమోదుకు లేదా తొలగించేందుకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని తహశీల్దార్లను వెబ్ ఎక్స్ ద్వారా ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, రెవెన్యూ యం నగేష్, భూసేకరణ ఉప కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదులను దరఖాస్తు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

## తీవ్రవాదానికి వ్యతిరేకంగా

# దేశ ఐక్యతకు పాటుపడదాం

**నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి**

**నారాయణపేట టౌన్,ఆగష్టు 12 ప్రభాతవార్త :** తీవ్రవాదానికి వ్యతిరేకంగా దేశ ఐక్యతకు పాటు పడదామని నియోజకవర్గ ఎమ్మెల్యే పర్ణికారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో రాజీవ్‌గాంధీ సద్భావన జ్యోతి యాత్రకు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పట్టణంలో సైకిల్ మోటార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. దేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధి 80వ జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా ఈనెల 9వ తేదీ నుండి 20వ తేదీ వరకు చేపట్టిన రాజీవ్‌గాంధీ సద్భావనజ్యోతి యాత్ర సోమవారం జిల్లాకు చేరుకుంది. ఎమ్మెల్యే శ్రీహరి ఆధ్వర్యంలో ప్రారంభమైన జ్యోతియాత్ర నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి, డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్‌రెడ్డిలు సింగారం గేట్ దగ్గర యాత్రకు స్వాగతం పలికి జ్యోతిని అందుకున్నారు. అనంతరం పట్టణ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో యాత్ర అధ్యక్షులు దోర్లై, వర్కింగ్ ప్రెసిడెంట్ సుజేంద్రశెట్టి, కార్యదర్శి అయ్యర్, ఉపాధ్యక్షులు శ్రీనివాప్ప,డిసిసి అధ్యక్షులు ప్రశాంత్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ గందె అనసూయ సీనియర్ నాయకులు బండి వేణుగోపాల్, మనోహర్‌గౌడ్, గోపాల్‌రెడ్డి, రవిందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు శివారెడ్డి, ఎండి సలీం, కావలి నరహరి,బాల్‌రెడ్డి, వీరన్న, విద్యాసాగర్‌గౌడ్, జి. మహేష్, కౌన్సిలర్లు మహేష్, అమిరుద్దిన్, లిచ రఘు, మహిమూద్ ఖురేషి, యూసుఫ్ తాజ్, జొన్నల్ సుభాష్, వెంకటయ్య, కార్తీక్, మనోజ్, వినోద్, ఎన్ఎస్‌యుఐ నాయకులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యేలు



సద్భావన యాత్ర జ్యోతి అందుకుంటున్న ఎమ్మెల్యేలు

## ప్రతి ఇంటిపై

# జెండా ఎగరాలే..

**జాతీయ సమైక్యతను చాటాలి:ఎంపి డికె అరుణ**



ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 12 ప్రభాతవార్త :** ఇంటింటిపై మువ్వన్నెల జెండా ఎగురవేయాలని భారత జాతి సమైక్యతను చాటాలని మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణమ్మ పిలుపునిచ్చారు. బిజెపి కేంద్ర కార్యవర్గం పిలుపు మేరకు సోమవారం మహబూబ్‌నగర్‌లో మహిళల మోర్చా, యువమోర్చాల ఆధ్వర్యంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా ర్యాలీలో ఆమె పాల్గొన్నారు. విద్యార్థులు, మహిళా, యువమోర్చా నాయకులతో కలిసి ర్యాలీలో పాదం కలిపారు. దేశం మీదకు దేశం యుద్ధం బంగ్లాదేశ్ వంటి పలు దేశాల్లో గందరగోళ పరిస్థితుల నేపథ్యంలో భారతీయులు గర్వపడాలన్నారు. ప్రధాని మోడీ పాలనలో ఈ దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నామని చాటి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ప్రతి పౌరుడు భారతజాతి సమైక్యతను కాపాడుతూ భావి తరాలలో దేశభక్తి స్ఫూర్తిని నింపాల్సిన అవసరం ఉందన్నారు.

**ర్యాలీ సాగిందిలా...**

బిజెపి యువమోర్చా, మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ హర్ ఘర్ తిరంగా ర్యాలీ ఎన్టీఆర్ స్టేడియం నుంచి తెలంగాణ చౌరస్తా వరకు సాగింది. ఈ ర్యాలిని ప్రారంభించిన అరుణమ్మ బిజెపి ముఖ్య నాయకులు, పాఠశాల,కళాశాలల విద్యార్థులు, మహిళా, యువమోర్చా నాయకులు, కార్యకర్తలతో కలిసి ముందుకు సాగారు. కార్యక్రమంలో నాయకులు పద్మజారెడ్డి, పి శ్రీనివాస్‌రెడ్డి, సాహితీరెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, నవీన్‌రెడ్డి తదితర నాయకులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






ర్యాలీని ప్రారంభిస్తున్న ఎంపి డికె అరుణమ్మ , మహిళల మోర్చా, యువమోర్చాల ఆధ్వర్యంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా ర్యాలీ

# రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయం..

**సద్భావన జ్యోతి యాత్రలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**

**మక్తల్,ఆగష్టు 12 ప్రభాతవార్త :** భారత ప్రధానిగా రాజీవ్‌గాంధి అందించిన సేవలు చిరస్మరణీయమని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. రాజీవ్‌గాంధి జయంతి ఉత్సవాల్లో భాగంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన రాజీవ్‌జ్యోతి సద్భావన యాత్ర సోమవారం మక్తల్ నియోజకవర్గం మీదుగా తెలంగాణలోకి అడుగుపెట్టింది. ఈ సందర్భంగా మక్తల్ పట్టణం మీదుగా భారీగా బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటి రంగం కళకళలాడుతున్నంత వరకు రాజీవ్‌గాంధీ పేరు చెరిగిపోదని అన్నారు. దేశంలో ఐటీ రంగంలో సమూలమైన సంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత రాజీవ్‌గాంధీకే దక్కిందన్నారు. ఆయన ఆశయ సాధనకై ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కంకణబద్ధులై దేశంలో మరోసారి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బంగ్లాదేశ్‌లో హిందువు అణచివేతకు, దౌర్జన్యాలకు గురవుతున్నారని వారికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్‌రెడ్డి, గవినోళ్ల గోపాల్‌రెడ్డి, జి. లక్ష్మారెడ్డి, గణేష్, ఆనంద్‌గౌడ్, రవికుమార్, కోళ్ల వెంకటేష్, రహీంపటేల్, కార్యకర్తలు పాల్గొన్నారు.



సద్భావన జ్యోతి యాత్రలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

# స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**

**వనపర్తి ప్రతినిధి ఆగష్టు12 ప్రభాతవార్త:**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు.సోమవారం ఐ.డి.ఓ.సి సమావేశ మందిరంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. వేడుకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కార్యక్రమ ప్రోటోకాల్ నోడల్ అధికారిగా ఆర్డీఓను నియమిస్తున్నట్లు తెలిపారు.షామియానా, కూర్చోడానికి ఏర్పాట్లు,ఆహ్వాన పత్రికలు పంపించడం వంటివి చూసుకోవాలని ఆర్డీఓను ఆదేశించారు.పూలతో వేదిక అలంకరణ తదితర ఏర్పాట్లు ఉద్యానవన శాఖ అధికారి,పోలీస్ బందోబస్తు గార్డ్ ఆఫ్ ఆనర్ జిల్లా పోలీస్ శాఖకు అప్పగించారు.ప్రభుత్వ కార్యాలయాలకు త్రివర్ణ రంగుల్లో విద్యుత్ దీపాలంకరణ చేయాలని స్టాల్స్ ప్రథమ చికిత్స,ఫైర్ ఇంజన్ ఏర్పాటు చేయాలని సూచించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్ అడిషనల్ ఎస్పీ తేజావత రామదాసు,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఐ.డి.ఓసి కార్యాలయంలో జిల్లా అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

### గద్వాలలో..

**గద్వాల ,ఆగష్టు 12 ప్రభాతవార్త:**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా స్వతంత్ర దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల వారీగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో వేడుకలు నిర్వహించనున్నందున అందుకనుగుణంగా వేదిక,సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని అన్నారు.అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని వేదిక స్థలి వద్ద అందుబాటులో ఉంచాలన్నారు.ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు.జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ వ్యవసాయ ,స్త్రీ శిశు సంక్షేమ,తదితర శాఖల పనితీరును చాటేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రోటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు.అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ,వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు.
జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు.ఉత్తమ ఉద్యోగుల ఎంపిక కోసం శాఖల వారీగా ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్ రావు,ఆర్డిఓ రామచందర్ ,అడిషనల్ ఎస్పీ గుణశేఖర్ ,ఏఓ వీరభద్రప్ప,వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.




అధికారుల సమావేశం మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్ ,పాల్గొన్న అధికారులు

## ఎర్రసత్యం సేవలు మరువలేనివి

**మహబూబ్‌నగర్‌లో మాజీ ఎమ్మెల్యే ఎర్రసత్యం 29వ వర్థంతి వేడుకలో ఎంపి డికె అరుణ**

**బిసి సామాజిక వర్గ అభ్యున్నతికి ఎర్రసత్యం సేవలు మరువలేనివి : ఎంపి అరుణమ్మ**

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 12 ప్రభాతవార్త :** బిసి బడుగు వర్గాల ఆశాజ్యోతి దివంగత ఎమ్మెల్యే ఎర్రసత్యం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎంపి అరుణమ్మ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన 29వ వర్థంతి సందర్భంగా మహబూబ్‌నగర్ పట్టణంలోని ఆయన విగ్రహానికి బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బిసి సామాజిక వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి, సేవలు మరువలేనివని అన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు పి.శ్రీనివాస్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు పద్మజా రెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీరెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.



ఎర్రసత్యం విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపి డికె అరుణ, నాయకులు

### నివాళులర్పించిన ప్రముఖులు



మహబూబ్‌నగర్‌లో నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మాజీ ఎమ్మెల్యే ఎర్రసత్యం వర్థంతి సందర్భంగా మహబూబ్‌నగర్, జడ్చర్ల నియోజకవర్గాల్లో నివాళులర్పించారు. మహబూబ్‌నగర్‌లో మాజీ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్, ఎర్రసత్యం సోదరుడు,మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్‌తోపాటు ఇతర ప్రముఖులు పాల్గొని ఘన నివాళులర్పించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎర్రసత్యం చౌరాస్త వద్ద ఎర్రసత్యం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాజీ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ఎర్రసత్యం సేవలు ఎనలేనివని కొనియాడారు. అదేవిధంగా జడ్చర్ల మున్సిపాలిటీలోని ఎర్రసత్యం మెమోరియల్ పాఠశాలలో దివంగత మాజీ శాసన సభ్యుడు ఎర్రసత్యం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంగీత నాటక అకాడమీ మాజా చైర్మన్ బాద్మి శివకుమార్, పిట్టల మురళి, కరాటే శ్రీను,వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



జడ్చర్లలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్

## భూత్పూర్‌లో మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ ఎర్రసత్యం వర్ధంతి

### హాజరైన పలు పార్టీల బీసీ నాయకులు

**భూత్పూర్, ఆగష్టు 12, ప్రభాతవార్త:** జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ మఠారి సత్యనారాయణ (ఎర్ర సత్యం) 27వ వర్ధంతిని సోమవారం భూత్పూర్ పట్టణ కేంద్రంలో వివిధ పార్టీలకు చెందిన బీసీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. భూత్పూర్ పట్టణం జాతీయ రహదారి-44 కూడలిలో నాయకులందరూ కూడి ఎర్రసత్యం చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. గసత్యమన్న అమర్ రహే అంటూ నినాదాలు చేస్తూ వారుస్వర్గీయ సత్యం పట్ల తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్‌నాయకులు మనెమోని సత్యనారాయణ, మేకల సత్యనారాయణ, గొడుగు వెంకటరాజు, పులగుర్ల మల్లేష్, బోల వెంకట్రాములు, బోల శేఖర్, బోయిని కృష్ణయ్య, పులగుర్ల చంద్రమౌళి, చీపుర్ల తిరుపతయ్య, సత్తూర్ అశోక్‌గౌడ్, సత్తూర్ రాకేష్‌గౌడ్, ఆకుల రాములు, గడ్డం రాములు, గడ్డం మునయ్యలు పాల్గొనగా, కాంగ్రెస్ పార్టీ నుంచి జైదు తిరుపతయ్య, అనుప అంజనేయులు, లిక్కి రాజేష్‌గౌడ్, లక్ష్మయ్యలతో పాటు బీజేపీ నుంచి గంగాపురం రవీందర్, ఎంకంపల్లి మల్లేష్, పట్నం శ్రీశైలం, చీపుర్ల భీంరాజ్, పులగుర్ల వెంకటేష్‌లతో పాటు ఎర్రసత్యం అభిమానులు పలువురు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న వివిధ పార్టీల బీసీ నాయకులు

## మద్దిగట్లలో విద్యుదాఘాతానికి రైతు మృతి..!!

**భూత్పూర్, ఆగష్టు 12, ప్రభాతవార్త :** భూత్పూర్ మండలం మద్దిగట్ల గ్రామానికి చెందిన కుర్వ మేకల లక్ష్మయ్య(62) వ్యవసాయ పొలంలో ఆదివారం రాత్రి పంప్‌మోటార్ వద్ద స్టార్టర్ సర్వీస్ వైరు తగిలి విద్యుదాఘాతానికి బలయ్యాడని మృతుడు కుర్వ మేకల లక్ష్మయ్య కుమారుడు కుర్వ మేకల శివరాజ్ సోమవారం ఉదయం భూత్పూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై చంద్రశేఖర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఫిర్యాదులో పేర్కొన్న విధంగా ఎస్సై కథనం ప్రకారం మృతుడు కుర్వ మేకల లక్ష్మయ్య ఆదివారం సాయంత్రం 5గంటల ప్రాంతంలో తమ పొలంలోని మొక్కజొన్న చేనుకు నీరు వది లేందుకు మోటార్ స్టార్ట్ చేసి వస్తానని ఇంటినుంచి బయలు దేరాడు. రాత్రి 8గంటలైనా ఇంటికి రాకపోయే సరికి వృతుని కుమారులు మల్లేష్, శివరాజ్‌లు పొలం వద్దకు వెళ్లి చూడగా, వారి తండ్రి కుర్వ మేకల లక్ష్మయ్య మోటర్, స్టాటర్ వద్ద శవమై పడి ఉన్నట్లు తెలిపారు. వ్యవసాయ పంప్‌సెట్‌కు విద్యుత్ సరఫరా అయ్యే వైరు, స్థాటర్ వద్ద కొంత తెగి ఉండడం గమనించామని మృతుని కుమారులు గమనించినట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. శవాన్ని శవపరీక్షల నిమిత్తం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. మృతుని కుమారుడు కుర్వ మేకల శివరాజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.

## సొంత ఖర్చులతో చేతి పంపుకు మరమ్మతులు

**వీపనగండ్ల ఆగష్టు 12 ప్రభాతవార్త :** గత కొన్ని నెలలుగా వీపనగండ్ల గ్రామ సమీపంలోని రంగారెడ్డి గారి మైసమ్మ వద్ద మరమ్మత్తులకు నోచుకోక వృధాగా పడి ఉన్న చేతి పంపును మండల బిఆర్ఎస్ పార్టీ నేత మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు ముంతా మల్లయ్య యాదవ్ తన సొంత ఖర్చులతో సోమవారం నాడు మరమ్మత్తులు చేయించి రంగా రెడ్డి మైసమ్మ వద్దకు వచ్చే భక్తులకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చేశారు. చేతి పంపును మరమ్మత్తు చేయించడంతో మైసమ్మ వద్దకు వచ్చే భక్తులకే కాక పంట పొలాలకు వెళ్లే రైతులకు , రైతు కూలీలకు, అమ్మాయి పల్లి రోడ్డు వెంట వెళ్లే ప్రయాణికులకు తాగునీటి ఇబ్బందులు తొలిగాయి ముంత మల్లయ్య యాదవ్ రంగారెడ్డి గారి మైసమ్మ వద్దకు వచ్చే భక్తులు తాగునీటికి పడుతున్న ఇబ్బందులను గుర్తించి చేతి పంపుకు మరమ్మత్తు చేయించడం పట్ల భక్తులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



సొంత ఖర్చులతో మరమ్మత్తు పనులను చేయించిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ముంత మల్లయ్య

## దేశ స్వతంత్ర ఉద్యమ నాయకుల పోరాట ఫలమే స్వేచ్ఛ..

**అమరచింత ఆగష్టు 12 ప్రభాతవార్త :** బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి దేశ స్వతంత్రం కోసం పోరాడి అమరులైన మహనీయుల ఉద్యమ ఫలితమే నేడు దేశ ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని బీజెవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి, మెరువ రాజు, బిజెపి అమరచింత పట్టణ అధ్యక్షులు, క్యామ భాస్కర్ అన్నారు. కేంద్ర బిజెపి కమిటీ పిలుపు మేరకు సోమవారం అమరచింత పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో హర్ గర్ తిరంగా భాగంగా అమరచింత పట్టణంలో స్వతంత్ర సమరయోధుల విగ్రహాలను బిజెపి నాయకులు శుభ్రపరిచారు. అలాగే స్వతంత్ర మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. విగ్రహాల చుట్టుముట్టు పారిశుద్ధ్య పనులు చేపట్టి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో గొల్ల శ్రీనివాసులు, బిజెపి సోషల్ మీడియా ఇంచార్జ్ రాకేష్ శెట్టి, ఎం అనిల్, నరాల సిద్దు, భీమా సేన కామ భరత్ ,అర్జున్ కుమార్ ,కొంగరి కృష్ణమూర్తి కావలి నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.



అమరచింతలో స్వతంత్ర సమరయోధుల విగ్రహాలను శుభ్రపరుస్తున్న బిజెపి నాయకులు

## ఉప్పునుంతలలో పాడి రైతుల నిరసన

**ఉప్పునుంతల, ఆగష్టు 12 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల పోచమ్మ చౌరస్తాలో పాడి రైతులు తమ నిరసనను వ్యక్తం చేశారు. పాడి రైతుల నుంచి విజయడైరీ కొనుగోలు చేసిన పాల డబ్బులు చెల్లించడం లేదని స్థానిక పోచమ్మ చౌరస్తా వద్ద పాల క్యాన్లతో పాడి రైతులు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ రెండు నెలలుగా పాల డబ్బులు చెల్లించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాడి రైతులకు డబ్బులు చెల్లించడంలో కాలయాపన చేస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాల ద్వారానే జీవనోపాధి పొందుతున్న రైతులకు సకాలంలో డబ్బులు చెల్లించకపోతే తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలని వారు ధ్వజమెత్తారు. ఇప్పటికైనా అచ్చంపేట విజయ డైరీ మేనేజర్ స్పందించి రైతులకు చెల్లించాల్సి న డబ్బులు వెంటనే చెల్లించాలని వారు కోరారు.



నిరసన వ్యక్తం చేస్తున్న పాడి రైతులు

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

**గద్వాల ఆగష్టు 12, ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని 3వ వార్డ్ హమాలీ కాలనీ గల అభయాంజనేయ దేవస్థాన 8వ వార్షికోత్సవ సందర్భంగా భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ బి.యస్ కేశవ్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారిని దర్శించుకున్నారు. అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా గద్వాల ప్రజలందరూ సుబిక్షంగా ఉండాలని స్వామి వారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం మున్సి పల్ చైర్మన్‌కి ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి.కోటేష్ నాగులుయాదవ్ రంజిత్ కుమార్ నెంబర్ నర్సింహులు కమ్మరిరాము వడ్డేకృష్ణ ,భక్తులు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



అన్నదానం కార్యక్రమంలో అన్నదానం చేస్తున్న చైర్మన్ కేశవ్

### ధనార్జనే ధ్యేయంగా..

# ప్రైవేట్ విద్యా సంస్థలు..

### విద్యా సంస్థలో యూనిఫామ్, షూ బుక్స్ ఇలా పలు రకాల వస్తువుల వ్యాపారాలకు నిలయంగా విద్యా సంస్థలు పట్టించుకోని విద్యాధికారులు

**గద్వాల టౌన్, ఆగష్టు 12 ప్రభాతవార్త:** ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలో యూనిఫామ్, షూ బుక్స్ ఇలా పలు రకాల వస్తువులను విక్ర యిస్తూ ధనార్జనే ధ్యేయంగా విద్యాసంస్థలు వ్యాపారాలకు నిలయంగా మారాయని పిడిఎస్‌యు విద్యార్థి సంఘం నాయకులు ఆరోపిం చారు. విద్యా సంస్థల్లో విచ్చలవిడిగా, ఇష్టానుసారంగా విక్రయాలు జరుపుతున్న జిల్లా విద్యాశాఖ అధకారులు నిద్ర పోతున్నారా అని ప్రశ్నించారు. ప్రవేట్ పాఠశాలకు అనుబంధంగా విద్యాశాఖ నిబంధనలకు వ్యతిరేకంగా పాఠశాలలోనే అనుమతులు లేకుండాగా హాస్టల్స్ నడుపుతున్న పట్టించుకోవడం లేదన్నారు. పాఠశాలలకు మున్సిపాలిటీ నుండి హోమ్ పరిమిషన్ తీసుకొని కమర్షియల్ గా ప్రవేట్ ,కార్పోరేట్ ,పాఠశాలలు నడుపుతున్న మున్సిపాల్ కమిషనర్ ,అధికారులు చోద్యం చూస్తున్నారన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పిడిఎస్‌యు నాయకులు

ప్రవేట్ పాఠశాలలో యూనిఫామ్, షూ ,బుక్స్ వంటివి అమ్మకూడదు అనే ప్రభుత్వ సర్క్యూలర్ ను పట్టించుకోవడం లేదంటే. ఈ జోగులంబ గద్వాల జిల్లాలో జిల్లా కలెక్టర్ గానీ జిల్లా విద్యశాఖ అధికారులు అసలు ఉన్నట్లా లేనట్లేనా అని ప్రశ్నించారు. సోమవారం గద్వాల పట్టణ కేంద్రంలోని పిడిఎస్‌యు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి చాంద్ పాషా మాట్లాడుతూ విద్యాసంస్థలపై విద్యాధికారులను మండిపడ్డారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల్లో యూనిఫామ్, షూ, బుక్స్ వంటివి అమ్మకాలు చేయవద్దు. హైదరాబాద్ డి.ఈ.ఓ ఇచ్చిన సర్క్యూలర్‌ను జోగులాంబ గద్వాల జిల్లాలో కూడా అమలు చేయాలని ,ప్రైవేట్ స్కూల్స్ (ఎస్‌టిపిటిఈ ,సిబిఎస్ఈ, ఐసిఎస్ఈ, )లో యూనిఫామ్, షూస్, బెల్ట్, స్టేషనరీ, పుస్తకాలు వంటివి అమ్మడం నిషేధం అని సర్క్యూలర్‌ను విద్యాశాఖ అధికారులు గద్వాల జిల్లాలోను జారీ చేయాలని, అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలన్నారు. జిల్లాలోని ప్రైవేట్ ,కార్పొరేట్ విద్యాసంస్థల్లో విచ్చలవిడిగా ఫీజులను వసూలు చేస్తూ పిల్లల తల్లిదండ్రుల నుండి పుస్తకాలు, టై, బెల్ట్, షూ పేర్లతో ఫిజులను ముక్కుపిండి వసూలు చేస్తున్నారని, ఫిజుల దోపిడీని అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. అనుమతులు లేని పాఠశాలలపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దశల వారిగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా నాయకులు తిరుమల్, అకేపోగు రాజు, మన్యం, మురళి, కల్యాణ్, మహేష్, సురేందర్, తిరుమల్, మునాఫ్, రాజేష్, శివ ,చోటు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించుటకై నేడు ధర్నా

### యువజన సంఘం డివైఎఫ్ఐ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షుడు వై నాగరాజు



వై నాగరాజు

**వీపనగండ్ల ఆగష్టు 12 ప్రభాతవార్త :** వీపనగండ్ల ,బొల్లారం ,కొర్లకుంట గ్రామానికి కొల్లాపూర్ నుండి బొల్లారం గ్రామానికి కోర్లకుంట మీదుగా ఆర్టీసీ బస్సు నడపాలని భారత ప్రజా తంత్ర యువజన సంఘం డివైఎఫ్ఐ వనపర్తి జిల్లా ఉపాధ్యాక్షులు వై నాగరాజు కొల్లాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా నాగరాజు మాట్లాడుతూ కరోనా కన్నా ముందు వనపర్తి డిపో నుండి కొర్లకుంట మీదుగా కొల్లాపూర్ కు, వనపర్తికి బస్సు రెండు ట్రిప్పులు చేసేది. కరోనా తర్వాత ఈ బస్స తిరగడం లేదు. బస్సు లేకపోవడంతో బొల్లారం, కోర్లకుంట గ్రామాల నుండి వనపర్తి జిల్లా సెంటర్‌కు బస్సు సౌకర్యం లేకపోవడం వలన ఎంతో ఇబ్బంది పడుతుండటంతో, బస్సు సౌకర్యం కల్పించాలని కొల్లాపూర్ బస్సు డిపో మేనేజర్‌కి వనపర్తి బస్సు డిపో మేనేజర్‌కి గత రెండు సంవత్సరాల నుండి వినతిపత్రం ఇవ్వడంతో పాటు, మంత్రి జూపల్లి కృష్ణరావు దృష్టికి కూడా తీసుకుపోవడం జరిగింది. అయినా ఎవరు స్పందించడం లేదని అన్నారు. బస్సు సౌకర్యం కల్పించాలని, మంగళవారం కొర్లకుంట క్రాస్ రోడ్డు దగ్గర యువజన సంఘం, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, మహిళా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేయాలని నిర్ణయించుకోవడం జరిగింది. కావున ఈ రెండు గ్రామాల నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## జర్నలిస్టు యోగిరెడ్డి కుటుంబాన్ని ఆదుకోవాలి

### జర్నలిస్టు యోగిరెడ్డికి నివాళులర్పించిన మహబూబ్‌నగర్ టియుడబ్ల్యుజే ఐజేయూ జర్నలిస్టులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగష్టు 12 ప్రభాతవార్త :** కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా బిడ్డతో సహా ఆత్మహత్య చేసుకున్న యువ జర్నలిస్టు యోగిరెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని టియుడబ్ల్యు మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు దత్తేంద్ర కోరారు. వరంగల్ తొలివెలుగు స్టాఫ్ రిపోర్టర్ యోగిరెడ్డి అతని కూతురు ఆధ్యారెడ్డి పవిత్ర ఆత్మలకు శాంతి చూకూరాలని మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద టీయుడబ్ల్యుజె ఐజెయు సంఘం ఆధ్వర్యంలో జర్నలిస్టులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా దత్తేందర్ మాట్లాడుతూ మృతి చెందిన జర్నలిస్టు యోగిరెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. భవిష్యత్తులో జర్నలిస్టులకు ఆర్థిక ఇబ్బందులు రాకుండా పక్క రాష్ట్రాల్లో ఇచ్చినట్లు తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టులకు గౌరవ వేతనం ప్రకటించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అతిచిన్న వయసులో యువ జర్నలిస్టు ప్రస్తుత పరిస్థితులను తట్టుకోలేక ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకోవడం జర్నలిస్టుల పరిస్థితికి అద్దం పడుతుందన్నారు. గత ప్రభుత్వంలో జర్నలిస్టులకు పెద్ద ఎత్తున హామీలు చూపి నెరవేర్చలేదని ఆరోపించారు. ప్రభుత్వం జర్నలిస్టులకు అండగా నిలవాలని, స్వేచ్ఛగా వార్తలు రాసుకునే అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జర్నలిస్టులు జెమిని శేఖర్, మణిప్రసాద్, శ్రీనివాస్‌సాగర్, ఎన్.సతీష్‌రెడ్డి, మధు, వెంకటేష్‌గౌడ్, వెంకటయ్య, గోకులం వెంకటేష్, రవికుమార్, రాజు, శ్రీనివాస్, రాఘవేందర్‌రెడ్డి, వరప్రసాద్, రఘు, కిరణ్ పాల్గొన్నారు.



జర్నలిస్టు యోగిరెడ్డికి నివాళులర్పిస్తున్న ఐజెయు నాయకులు

## విజయోత్సవ ర్యాలీకి భారీగా తరలించండి

**ఆత్మకూర్ ఆగష్టు 12 ప్రభాతవార్త :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ విజయోత్సవ ర్యాలీకి ఉమ్మడి ఆత్మకూరు మండలం నుండి మాదిగ సోదరులు భారీగా తరలిరావాలని ఆత్మకూరు మండల ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు కృష్ణ మాదిగ చంద్రశేఖర్ తదితరులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం రోజు మండలంలోని ఖానాపూర్ గ్రామంలో విజయోత్సవ ర్యాలీకి భారీగా తరలిరామంటూ ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ప్రసంగించారు. గత 30 సంవత్సరాలుగా ఏబిసిడి వర్గీకరణ కోసం ఉద్యమం కొనసాగించి నిరాండబరంగా జీవితం కొనసాగించిన మందకృష్ణ మాదిగ మంగళవారం రోజు ఢీల్లీ నుండి హైదరాబాద్ కు వస్తున్న నేపథ్యంలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి కొనసాగుతున్న విజయోత్సవ ర్యాలీకి భారీగా మాదిగ సోదరులు తరలివచ్చి జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తక్షణమే రాష్ట్రంలో ఏబిసిడి వర్గీకరణ కొనసాగించి మాదిగ ఉప కులాలకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాహి ,భాస్కర్ ,చింటూ తదితరులతో పాటుగా పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.



ఎమ్మార్పీఎస్ సమావేశంలో పాల్గొన్న నాయకులు

## బస్సు సౌకర్యం కల్పించినందుకు మేనేజర్‌కు కృతజ్ఞతలు

**ఇటిక్యాల ఆగష్టు 12 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ధర్మవరం వల్లూరు స్టేజీలలో నేటి నుండి వనపర్తి డిపో బస్సు ఆపేందుకు వనపర్తి డిపో మేనజర్ వేణుగోపాల్ డ్రైవర్లకు కండక్టర్లుకు ఆదేశాలు ఇవ్వడంతో సోమవారం ధర్మవరం వల్లూరు స్టేజిలలో బస్సును నిలుపుదల చేశారు. సందర్భంగా వల్లూరు గ్రామ నాయకులు ధర్మవరం గ్రామ నాయకులు వనపర్తి డిపోకు చెందిన బస్సును స్టేజీలో నిలిపి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గత కొన్ని రోజుల క్రితం వల్లూరు గ్రామానికి చెందిన నాయకులు ధర్మవరం వల్లూరు స్టేజీలలో వనపర్తి డిపో మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు. స్పందించిన మేనేజర్ గ్రామ నాయకులు విన్నపం మేరకు సోమవారం నుండి బస్సును స్టేజీలో ఆపడంతో అందుకు డిపో మేనేజర్ కు గ్రామాల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా వల్లూరు ధర్మవరం గ్రామానికి చెందిన నాయకులు మాట్లాడుతూ మేనేజర్ స్పందించి బస్సును ఆపేందుకు నిర్ణయించారని అందుకు రెండు గ్రామాల ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యకమ్రంలో గిడ్డారెడ్డి, కిషోర్ ధర్మారెడ్డి, రవి ప్రకాష్ ,గోవిందరాజులు, శ్రీనివాస్‌రెడ్డి, పూజరి కృష్ణమాచార్యులు ధర్మవరం మాజీ సర్పంచ్ మధునాయుడు రెండు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.




వనపర్తి డిపోకు చెందిన బస్సును ధర్మవరం స్టేజిలో అపి పూజ కార్యక్రమాలు నిర్వహించిన గ్రామాల నాయకులు

## ఎమ్మెల్యే సహకారంతో భీమా కాలువ పనులు ప్రారంభం

**ఆత్మకూర్ ఆగష్టు 12 ప్రభాతవార్త :** ఆత్మకూరు మండలంలోని పిన్నంచర్ల గ్రామంలో గడచిన రెండు సంవత్సరాలుగా భీమా ఫేస్టివ్ కాలువ నుండి సాగునీరు అందగా రైతులు పడుతున్న ఇబ్బందులను మక్తల్ ఎమ్మెల్యే వాకిడి శ్రీహరి దృష్టికి తీసుకు వెళ్లడంతో తక్షణమే స్పందించి పనులు ప్రారంభించినట్లుగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజన్న ,మల్లేష్ గౌడ్ తదితరులు తెలిపారు. గత కొన్ని సంవత్సరాల నుండి భీమా పేస్ టు కాల్వ పనుల్లో జరుగుతున్న జాతీయాన్ని కాలువల్లో పేరుకుపోయిన ముళ్ళపొదలు తొలగించకపోవడం మూలంగా చివరి ఆయకట్టుకు సాగునీరు అందక రైతులు తీవ్ర ఇక్కట్లకు గురయ్యే వారని వారు తెలిపారు. గత పది రోజుల క్రితం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని కలిసి రైతుల పరిస్థితి వివరించగా తక్షణమే స్పందించి రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని సోమవారం రోజు పనులు ప్రారంభించేందుకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించడంతో జెసిబి ద్వారా పనులు ప్రారంభించినట్లుగా నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యనారాయణ హుజూర్ తదితరులతో పాటుగా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పిన్నంచర్ల గ్రామ శివారులో భీమా కాలువ పనులు కొనసాగిస్తున్న దృశ్యం

## ఘనంగా ఎన్‌ఆర్ రంగనాథం జయంతి



రంగనాథం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సభ్యులు

**జడ్చర్ల, ఆగష్టు 12 ప్రభాతవార్త :** గ్రంథాలయ పాలకుల దినోత్సవం సందర్భంగా బాదేపల్లి పట్టణంలో ఉమెన్ డెవలప్‌మెంట్ సొసైటీ కార్యాలయంలో సోమవారం గ్రంథాలయ అభివృద్ధి పితామహుడు ఎస్ఆర్ రంగనాథం జయంతి వేడుకలు నిర్వహించారు. ఉమెన్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుట్టు శిక్షణ శిబిరం విద్యార్థులకు ఏఎస్ఆర్ రంగనాథ జయంతి సందర్భంగా గ్రంథాలయ పాలకుల దినోత్సవం నిర్వహించారు ఆయన సేవలను వివరించారు. మహనీయుల జీవిత చరిత్ర తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉమెన్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షురాలు బాలమణి, సంగీత, మాధురి, భారతి, మౌనిక, సంస్కార భారతి సభ్యుడు గోనెల రాధాకృష్ణ, గోపాల్‌గౌడ్, యశ్వంత్, గంగాధర్‌గౌడ్ పాల్గొన్నారు.

## ఎంఈఓకు ఘనంగా సన్మానం



ఎంఈఓను సన్మానిస్తున్న దృశ్యం

**ఉప్పునుంతల, ఆగష్టు 12 ప్రభాతవార్త :** మండల విద్యాధికారిగా శంకర్ సోమవారం బాధ్యతలు చేపట్టడంతో జిల్లాల సంఘం అధ్యక్షుడు, ఉప్పునుంతల కాంప్లెక్స్ హెచ్ఎం జటప్రోలు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బిచ్యానాయక్, మేడిపూరి మల్లేష్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్యాంసుందర్‌గౌడ్, జిల్లా బాధ్యులు అజ్మతుల్లా, ఉప్పునుంతల మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నరసింహారెడ్డి, అమీర్‌పాషా, కార్యాలయ సిబ్బంది తిరుపతి ఉన్నారు.

## మండల విద్యాధికారిగా శంకర్

**ఉప్పునుంతల, ఆగష్టు 12 ప్రభాతవార్త :** మండల విద్యాధికారిగా శంకర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన బదిలీలలో గతంలో పనిచేసిన రామారావు బదిలీపై హైదరాబాద్‌కు వెళ్లారు. గతంలో పనిచేసిన మండల విద్యాశాఖాధికారి రామారావు నియోజకవర్గంలోని ఉప్పునుంతల, బల్మూరు, అచ్చంపేట మండలాలకు ఇంఛార్జి ఎఈఓగా వ్యవహరించారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖవారు సంయుక్తంగా చేపట్టిన బదిలీలలో కల్వకుర్తి మండల విద్యాధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్నశంకర్ అచ్చంపేట నియోజకవర్గంలోని ఉప్పునుంతల, అచ్చంపేట మండలాలకు ఇంఛార్జి ఎంఈఓగా బాధ్యతలు తీసుకున్నారు. ఆయనకు మండలంలోని పాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.



విద్యాధికారిగా శంకర్

## మాదకద్రవ్య రహిత భారత్ నిర్మాణంలో యువత ముందుండాలి

### ప్రధానోపాధ్యాయులు అనిల్‌గౌడ్



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

**మక్తల్ టౌన్, ఆగష్టు 12 ప్రభాతవార్త :** ఏ దేశానికైనా యువతే శక్తి, సమాజం దేశం అభివృద్ధిలో యువత శక్తి ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. మాదకద్రవ్య రహిత భారత్ ప్రచారంలో గరిష్ట సంఖ్యలో యువత చేరడం చాలా ముఖ్యం. దేశం ఈ సవాళ్లను స్వీకరిస్తూ, ఈ రోజు మనం ముక్త్ భారత్ అభియాన్ క్రింద ఐక్యమై ప్రతిజ్ఞ తీసుకున్నా సమాజం, కుటుంబం, స్నేహితులు మాత్రమే కాకుండా మనం కూడా మాదకద్రవ్య రహితముగా అవుతామని ప్రతిజ్ఞ చేస్తున్నామని యువతను చైతన్యపరచాలని అన్నారు. మార్పు మనతోనే ప్రారంభం కావాలని మనమందరం కలిసి మన నారాయణపేట జిల్లాను మాదకద్రవ్యాల రహితంగా మార్చేందుకు గట్టి నిర్ణయం తీసుకుందామని అన్నారు. నా దేశాన్ని మాదకద్రవ్యాల రహితంగా మార్చడానికి నా శక్తి మేరకు నేను చేయగలిగినదంతా చేస్తానని ప్రతిజ్ఞ విద్యార్థులతో చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్‌గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైల్వే అండర్ బ్రిడ్జి వద్దు

### పై వంతెన ఏర్పాటు చేసేలా కృషి చేయండి.. రంగారెడ్డిగూడ రైల్వే క్రాసింగ్ వద్ద

**ఎంపి అరుణమ్మకు ఆయా గ్రామస్తులు వినతి**


ఎంపి డికె అరుణమ్మకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**రాజాపూర్,ఆగష్టు 12 ప్రభాతవార్త :** రాజాపూర్ మండలం రంగారెడ్డిగూడలో రైల్వు అండర్ బ్రిడ్డి వద్ద పై వంతెనని ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం రంగారెడ్డిగూడ రైల్వే క్రాసింగ్ వద్ద ఆయా గ్రామాల ప్రజలు ఎంపి డికె అరుణమ్మకు వినతి పత్రం అందజేశారు. రైల్వేగేటు దగ్గర ప్రస్తుతం సర్వే చేసి అండర్ బ్రిడ్జి వేయాలని, రైల్వే అధికారులు సన్నాహాలు చేస్తున్నారని అందుకు పనులు కూడా మొదలు పెడుతున్నారని అయితే ఆ ప్రాంతంలో అండర్ బ్రిడ్జి వేయకుండా పై వంతెనను ఏర్పాటు చేయాలని కోరుతూ ఎంపి డికె అరుణమ్మకు పలువురు బిజెపి నాయకులతో పాటు ఆయా గ్రామాల ప్రజలు వినతి పత్రం అందజేశారు. అండర్ బ్రిడ్జి వేయడం ద్వారా వర్షం పడితే నీరు వెళ్లకుండా అక్కడి నిలిచిపోయి వాహనాల రాకపోకలు నిలిచిపోతాయని అండర్ బ్రిడ్జి వేయడం ద్వారా అభివృద్ధి కూడా జరగదని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎంపి అరుణమ్మకు వినతి పత్రం అందజేసిన వారిలో రాజాపూర్ మండల బిజెపి అధ్యక్షులు కావలి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఆనంద్, ఎబివిపి నాయకులు బాలరాజ్, కాటేపాక మోహన్‌కుమార్, మహేష్, విజయ్, జవాజి, శ్రీశైలం, బాగా మల్లేష్, బైరమోని శ్రీను, అనిల్, బాలు, శ్రీనివాసులు, యాదగిరి, చాపల రమేష్, మంగలి నరసింహులు, నిరంజన్, రాజు, నర్సింగ్, భద్రనాయక్, హీరియానాయక్, శివ, కల్లేపల్లి, అగ్రహారం పొట్లపల్లి, గుండ్ల పొట్లపల్లి, పలుతండా గ్రామస్తులు పాల్గొన్నారు.

## జ్యోతి యాత్రకు భారీగా తరలిన కాంగ్రెస్ నాయకులు


ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో పాటుగా జ్యోతి యాత్రలో పాల్గొన్న ఆత్మకూర్ కాంగ్రెస్ నాయకులు

**ఆత్మకూర్ ఆగష్టు 12 ప్రభాతవార్త :** ఆల్ ఇండియా కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున కరిగే పలిపుమేరకు సోమవారం రోజు ప్రారంభమైన రాజీవ్ గాంధీ జ్యోతి యాత్రకు ఆత్మకూరు మండలం నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ మాజీ అధ్యక్షులు రహమతుల్లా మఖ్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజు యాదవ్‌ల నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు ద్విచక్ర వాహనాలపై భారీగా తరలి వెళ్లారు రాజీవ్ గాంధీ జ్యోతి యాత్రలో పాల్గొని దేశ సమైక్యత కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని తులసిరాజు యాదవ్ పేర్కొన్నారు. ఆత్మకూరు ఉమ్మడి మండలం నుండి వందల మంది కార్యకర్తలను తరలించినట్లుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. కర్ణాటక నుండి ప్రారంభమైన రాజీవ్ గాంధీ జ్యోతి యాత్ర తెలంగాణ రాష్ట్రంలోని మఖ్తల్ నియోజకవర్గంలోకి చెరుతున్న సందర్భంగా భారీగా తరలి వెళ్లేందుకు కాంగ్రెస్ నాయకులను సమయత పరిచినట్లుగా వారు తెలిపారు.

## చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే


చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**అయిజ ఆగష్టు 12 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం నందు కళ్యాణి లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ కార్యక్రమానికి సోమవారం ఎమ్మెల్యే విజయుడు ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక ప్రజా ప్రతినిధుతో కలిసి కళ్యాణి లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఇందులో భాగంగా 300 మంది కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లబ్ధిదారులకు స్వయంగా చెక్కులను అందించారు. కార్యక్రమంలో అయిజ మున్సిపాలిటీ చైర్మన్ చిన్న దేవన్న, తాసిల్దార్ జ్యోతి, వైస్ చైర్మన్ మాల నరసింహులు, కౌన్సిలర్లు సీఎం సురేష్, దేవరాజు, పూజారి వెంకటేష్, రాణెమ్మ, శశికళ, నాగమ్మ, సింగిల్ విండో డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, ఐజ మండల పరిధిలో ఉన్న వివిధ గ్రామాల మాజీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, మాజీ సర్పంచ్లు, మాజీ ఉప సర్పంచ్లు వార్డు మెంబర్స్ మొదలగు వివిధ పదవిలో ఉన్న ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## తపాలా పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి...

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 12 ప్రభాతవార్త:** తపాలా పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తపాలా వనపర్తి డివిజన్ పర్యవేక్షకులు భూమన్న అన్నారు. సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని తపాలాకార్యాలయ ఆవరణలో జిల్లా అధికారి సృజన్‌నాయక్ అధ్యక్షతన గ్రామీణ తపాల ఉద్యోగుల నాగర్‌కర్నూల్ జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తపాలా పర్యవేక్షకులు భూమన్న మాట్లాడుతూ తపాలా పథకాలు విస్తరించడంతోనే తపాలా శాఖ భవిష్యత్తు ఉందన్నారు. ప్రతి కుటుంబానికి ఏదో ఒక తపాలా పథకం అందించాలన్నారు. కేవలం తక్కువ ప్రీమియంతోనే రూ.10లోల ప్రమాద భీమా అందిస్తున్నామన్నారు. తపాలా శాఖ జీవిత భీమా, ప్రమాద భీమాల పై ఉపాధి హామీ కూలీలకు అవగాహన కల్పించి చేయించాలన్నారు. తపాలా ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఆసరా ఫించన్లు, ఉపాధి చెల్లింపులు చేస్తున్నామన్నారు. తపాలా పథకాలు అందరికి అందేలా గ్రామీణ తపాలా సిబ్బంది కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో తపాలా బ్యాంక్ మేనేజర్ ప్రసాద్, మహ్మద్ ఖాదన్, జగన్‌గౌడ్, గ్రామీణ తపాలా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చదువు ద్వారానే సమాజంలో మంచి గుర్తింపు...

### శ్రేష్ట ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు షూ పంపిణీ


విద్యార్థులకు షూ పంపిణీ చేస్తున్న దృశ్యం

**వెల్దండ, ఆగస్టు 12 ప్రభాతవార్త:** చదువు ద్వారానే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని శ్రేష్ట ఫౌండేషన్ చైర్మన్ షాపూరి సుష్మారవీందర్‌రెడ్డి అన్నారు. వెల్దండ మండలం రాచూర్ గ్రామ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం శ్రేష్ట ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ షాపూరి సుష్మారవీందర్‌రెడ్డి పాఠశాల విద్యార్థులకు షూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ శ్రేష్ట ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. విద్యార్థులు ఇష్టపడి చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులతో పాటు గ్రామానికి మంచి పేరు తీసుకొని రావాలన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ రాఘవేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, హన్మంత్‌రెడ్డి, జంగయ్య, కిష్టారెడ్డి, రామకిషన్ రావు, మురళిధర్‌రావు, సురేష్, జైపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఈనెల 18న సర్వాయిపాపన్న జయంతి

### వేడుకలు విజయవంతం చేయాలి


పాపన్నగౌడ్ సంఘం సభ్యులు

**మూసాపేట,ఆగష్టు 12 ప్రభాతవార్త :** సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు రంగం రంగ వైభవంగా నిర్వహించాని సోమవారం మండల కేంద్రమైన మూసాపేటలో అయ్యప్ప ఆలయ ఆవరణలో మండల సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ సంఘం సభ్యులు కలిసి సమావేశమై పాపన్న జయంతి వేడుకలు కలిసికట్టుగా ఘనంగా నిర్వహించాలని గౌడసంఘం సభ్యులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సభ్యుడు రామన్‌గౌడ్, మాజీ సర్పంచ్‌లు భాస్కర్‌గౌడ్, విజయభాస్కర్‌గౌడ్, బుచ్చన్నగౌడ్, మండల గౌడ సంఘం నాయకులు తిరుపతయ్యగౌడ్, రవిందర్‌గౌడ్, శశిధర్‌గౌడ్, రవిగౌడ్, వెంకటరాములుగౌడ్, చంద్రయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, వివిధ గ్రామాల గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల జీతాలు తక్షణమే విడుదల చేయాలి

### డిపిఓకు సిఐటియు నాయకుల వినతి


వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 12 ప్రభాతవార్త :** జిల్లాలో పలు పంచాయతీల్లో పెండింగ్‌లో ఉన్న ఎంపిడబ్ల్యు వర్కర్స్ వేతనాలు తక్షణమే విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు మహబూబ్‌నగర్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో నూతన డిపిఓగా వచ్చిన పార్థసారథికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నల్లవెల్లి కురుమూర్తి, ఎం. వెంకటేష్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జి. నారాయణలు డిపిఓ పార్థసారథిని కలిసి సోమవారం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి గ్రాంట్ విడుదలైందని, ఈ వారం రోజుల్లో అందరి అకౌంట్లో జీతాలు పడతాయని, ఏగ్రామ పంచాయతీలో అయినా పెండింగ్ ఉన్నా, ఇతర కారణాలతో ఆగిపోయిన తన దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. జిల్లాలోని ఎంపిడబ్ల్యు వర్కర్లందరూ వేతనాల కోసం ఇబ్బందులు పడుతున్న విషయమై తక్షణం రాష్ట్ర ప్రభుత్వం స్పందించి స్పెషల్ గ్రాంట్లను ఎక్కడా పెండింగ్ ఉండకుండా విడుదల చేయాలని కురుమూర్తి, వెంకటేష్‌గౌడ్, నారాయణలు ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే


విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

**గద్వాల టౌన్ ఆగష్టు 12 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలను సోమవారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సందర్శించారు. ఉదయం ప్రార్థన సమయంలో విద్యార్థులతో కలిసి ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రార్థన సమయంలో జాతీయ గీతంతో పాటుగా విద్యార్థులు పేపర్ చదవడం జనరల్ నాలెడ్జ్ కోషన్స్ అడగడం చాలా సంతోషమని, దీని వల్ల విద్యార్థులలో జ్ఞానం పెరుగుతుందని, ప్రతి ఒక్క విషయం కూడా విద్యార్థులకు తెలిసే అవకాశం ఉంటుందన్నారు. నేను కూడా గద్వాల ప్రాంతవాసిని నా చిన్నప్పటి నుంచి గద్వాలలో నా విద్యాభ్యాసం పూర్తి చేయడం జరిగిందని, గతంలో గద్వాల ప్రాంతం అంటే అక్షరాస్యతలో వెనుకబడిన ఉన్న ప్రాంతమని ఆసియా ఖండంలోని గట్టు మండలం చిట్టచివరిగా ఉండేదని చిన్నచూపులు చూసేవారని వారు అన్నారు. నేను ఎమ్మెల్యేగా గెలుపొందినప్పటి నుంచి మొదటి ప్రాధాన్యత విద్యారంగానికే ఇచ్చానని, ఈ ప్రాంతంలో విద్యారంగం అభివృద్ధి చెందాలని గ్రామీణ ప్రాంతంలోని పేద విద్యార్థులు కూడా ఉన్నత స్థాయి చదువులు చదువుకోవాలని సంకల్పంతో గద్వాల నియోజకవర్గంలో గురుకుల పాఠశాలలు, కళాశాలలు డిగ్రీ కళాశాలలు నర్సింగ్ కాలేజీలు తీసుకువచ్చామని త్వరలో మెడికల్ కాలేజీ కూడా ప్రారంభం కాబోతుందన్నారు. గ్రామీణ ప్రాంతంలోని పేద విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి లేకుండా గద్వాలలోనే విద్యార్థిని విద్యార్థులు ఉన్నత స్థాయి చదువుకుని భవిష్యత్తులో ప్రభుత్వం రంగంలో ఉద్యోగం సాధించి అతని స్థాయికి ఎదగాలని మీ తల్లిదండ్రులకు గురువులకు మీ గ్రామానికి గద్వాల ప్రాంతానికి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అదే విధంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల అభివృద్ధి కొరకు ఎమ్మెల్యే సహకారంతో ఈ గ్రౌండ్‌ను పాఠశాలకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే సహకారంతో గతంలో పాఠశాలలో టేబుల్స్ పుస్తకాలు అందించడం జరిగిందని, ఇటీవల ఎమ్మెల్యే ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించిన సమావేశంలో పాఠశాల అభివృద్ధి కొరకు గేల్ సంస్థ ద్వారా ప్రత్యేకత పాఠశాల అభివృద్ధి చేసే విధంగా విద్యారంగంలో గద్వాల ప్రాంతం మొదటి స్థానంలో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించడం జరుగుతుందన్నారు. కోటి రూపాయలతో పాటశాల అభివృద్ధి పూర్తిగా అవుతుందని ఈ విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగిందనీ త్వరలోనే పాఠశాల అభివృద్ధి తనవంతుగా కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, నాయకులు చంద్ర శేఖర్, వీరేష్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బృందం తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

### సింగిల్‌విండో కార్యాలయం వద్ద మొక్కలు నాటిన పిఎసిఎస్ చైర్మన్ పాలెం సుదర్శన్‌గౌడ్


మొక్కలు నాటుతున్న సుదర్శన్‌గౌడ్ తదితరులు

**జడ్చర్ల,ఆగష్టు 12 ప్రభాతవార్త :** జడ్చర్ల మండలం నాగసాల వద్ద సింగిల్ విండో గోదాం ఆవరణలో చైర్మన్ పాలెం సుదర్శన్‌గౌడ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మహబూబ్‌నగర్ జిల్లా సెంట్రల్ కో ఆపరేటివ్ ముఖ్య కార్యదర్శి తెల్కపల్లి లక్ష్మయ్య కార్యక్రమంలో 100కు పైగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లే ప్రగతికి మెట్లు అని రాబోయే తరాలకి మంచి గాలిని అందిస్తాయని చెట్ల వల్ల పర్యావరణ సమతుల్యతతో పాటు ప్రాణ వాయువును వర్షాలు కూడా కురుస్తాయన్నారు. ప్రతి ఒక్కరు చెట్లు నాటి రాబోయే తరాలకు చెట్లను మంచి కానుకగా ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నవనీత కొండల్, కోయిల్‌కొండ మండలం గార్లపాడ్ పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, బాదేపల్లి పిఎసిఎస్ వైస్ చైర్మన్ బి. సుధాకర్‌రెడ్డి, సింగిల్ విండో మానిటరింగ్ ఆఫీసర్ వేణుగోపాల్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ నరసింహారెడ్డి, మూడవ వార్డు కౌన్సిలర్ సతీష్, అప్పాయపల్లి రఘుపతిరెడ్డి, మాజీ ముడా డైరెక్టర్ ఇమ్ము, అల్వాన్‌పల్లి వెంకటేష్, కె. రఘుమారెడ్డి, అబ్దుల్ అలీం, డిసిసిబి మేనేజర్ జాఫర్, ఫీల్డ్ ఆఫీసర్ శివకుమార్, కె.హరిప్రసాద్, నాగసాల రైతులు పాల్గొన్నారు.

# వేధింపులకు గురిచేస్తే షీటీమ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలి


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**నారాయణపేట టౌన్,ఆగష్టు 12 ప్రభాతవార్త :** అమ్మాయిలను వేధింపులకు గురిచేస్తే షీటీం పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. జిల్లాఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు షీటీం పోలీసులు మహిళలపై జరుగుతున్న వేధింపులు, మహిళా చట్టాలపై, ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, సెల్‌ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, మూఢనమ్మకాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, అపరిచిత వ్యక్తుల నుండి అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ రూల్స్ పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్ పోలీసులు బాలరాజు, సమీనా, చెన్నయ్య మాట్లాడుతూ నారాయణపేట జిల్లా పరిధిలో మహిళలు, బాలికల రక్షణకై షీటీం పోలీసులు నిరంతరం పని చేస్తున్నారని విద్యార్థులను ఎవరైనా వేధింపులకు గురిచేసిన అరెస్మెంట్ చేసిన లైంగికంగా వేధించిన వెంటనే షీటీం పోలీసులకు సెల్ నంబర్ 8712670398కి సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి ఆకతాయిలపై చర్యలు తీసుకుని కౌన్సిలింగ్ ఇవ్వడం లేదా కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలకు వచ్చిపోయే సమయంలో కొత్త వ్యక్తులను నమ్మరాదని ఎవరైనా లిఫ్ట్ ఇస్తామన్న తీసుకోరాదని సూచించారు. అలాగే విద్యార్థులు చిన్నతనం నుండి చదువుపై శ్రద్ధ కనబర్చాలని సెల్‌ఫోన్ వినియోగానికి దూరంగా ఉండాలని వాటి వల్ల సమయం వృధా తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదని చదువుపై దృష్టి ఉంచి బాగా చదువుకుని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని షీటీమ్ పోలీసులు కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు షీటీం పోలీసులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ ది పోరాటాలు, త్యాగాల చరిత్ర

**వనపర్తి టౌన్ ఆగష్టు 12 ప్రభాతవార్త :** ఏఐఎస్ఎఫ్ ది పోరాటాల, త్యాగాల చరిత్ర అని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఇంచార్జ్ జే రమేష్, జిల్లా విద్యార్థి సంఘం మాజీ నాయకులు గోపాలకృష్ణ అన్నారు. వనపర్తి అంబేద్కర్ చౌక్ లో ఏఐఎస్ఎఫ్ 89 వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. 1936 ఉత్తరప్రదేశ్ లక్నోలో ప్రేమ్ నారాయణ భార్గవ్, బభృద్దీన్ విద్యార్థి నేతలు దేశ విముక్తి కి పోరాడే సంకల్పంతో ఏఐఎస్ఎఫ్ ను ఏర్పాటు చేశారన్నారు. దేశంలో ఏర్పడిన తొలి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు. మహమ్మద్ అలీ జిన్న అధ్యక్షతన జరిగిన ఏఐఎస్ఎఫ్ తొలి సభలో నెహ్రూ ప్రసంగించారని, మహాత్మ గాంధీ, రవీంద్రనాథ్ ఠాగూర్ సందేశాలు పంపారన్నారు. భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, రాజ్ గురు, సుఖదేవ్ లో స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో ఏఐఎస్ఎఫ్ పోరాడిందని పలువురు విద్యార్థి నాయకులు అమరులయ్యారన్నారు. విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు నినాదంతో ఏఐఎస్ఎఫ్ జరిపిన పోరటంలో 32 మంది విద్యార్థి నాయకులను కోల్పోయింది అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన మలిదశ ఉద్యమంలో వీరోచిత పోరాటం చేసిందన్నారు. చదువుతూ పోరాడు చదువుకై పోరాడు నినాదంతో ఏఐఎస్ఎఫ్ విద్యార్థుల కోసం పనిచేస్తోందన్నారు. శాస్త్రీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా, బిజెపి ప్రభుత్వం విద్యను కాషాయికరించే కుట్ర చేస్తోందన్నారు. విద్యా హక్కు చట్టం అమలుకు పలు పోరాటాలు చేపట్టిందన్నారు. నాణ్యమైన శాస్త్రీయ విద్య,పేద విద్యార్థులకు హాస్టళ్లు, స్కాలర్షిప్ లు పలు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని పోరాటం చేస్తోందన్నారు. రాష్ట్రంలో గత ఆరేళ్లుగా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్‌లను గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు యాజమాన్యాలతో ఎదుర్కొంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. పాఠశాల, కళశాలల భవనాలు, హాస్టల్ భవనాలు, ఉపాధ్యాయులు లెక్చరర్లు ల్యాబ్ లో కొరత ఉందన్నారు. మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. విద్యార్థుల కోసం పని చేస్తున్న ఏఐఎస్ఎఫ్ లో విద్యార్థులు చేరి సమస్యల పరిష్కారానికి పోరాడాలన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు జే నరేష్, డివిజన్ కార్యదర్శి వంశీ, చంద్రశేఖర్, మహేష్, మోహన్, విష్ణు, అశోక్, రాము, రాంబాబు, శివ యాదవ్ పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### బాల్యవివాహాలు జరిపిస్తే కఠిన చర్యలు


బాల కార్మిక చట్టాలపై వివరిస్తున్న చైల్డ్ ప్రొటెక్షన్ లీగల్ అధికారి శివ

**ఇటిక్యాల ఆగష్టు 12 ప్రభాతవార్త:** విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని గ్రామాలలో బాల్యవివాహాలు జరిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా చైల్డ్ లీగల్ ప్రొటెక్షన్ అధికారి శివ అన్నారు. సోమవారం మండల పరిధిలోని మహిళా,శిశు సంక్షేమ శాఖ జోగులాంబ గద్వాల వారి ఆధ్వర్యంలో ఎర్రవల్లిలోని ప్రభుత్వ పాఠశాల సాయుధ చైతన్య పాఠశాల బి.వీరాపురం ఉన్నత పాఠశాల ఆర్ గార్లపాడు గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులతో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ లీగల్ అధికారి శివ హాజరై మాట్లాడుతూ డగ్స్ ఉపయోగించడం వల్ల యువతలో సంభవించిన మార్పుల గురించి వివరిస్తూ ప్రస్తుత తరుణంలో యువత మాదకద్రవ్యాలకు బానిసగా మారుతున్నారని ఈ విధంగా బానిసగా మారడం ద్వారా తమ భవిష్యత్తు మొత్తం అంధకారంలోకి వెళుతుందని అలాంటి సంఘటనలు ఎక్కడ కూడా జరగకుండా మన వంతుగా కృషి చేయాలని సూచించారు. డ్రగ్స్ బారిన పడినవారు భవిష్యత్తు నాశనం అవుతుందని అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి సాధ్యం కాదని ఎవరు కూడా వాటికి బానిసలు కాకుండా ఉండాలని భవిష్యత్తులో మంచి చదువులు చదువుకొని ఉన్న స్థానంలో ఉండాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. అలాగే మీ గ్రామాలలో రక్షణకు సంబంధించి లేదా ఎలాంటి బాల్య వివాహాలు జరిగిన బాల కార్మికులుగా ఎవరైనా బాలలను గుర్తిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా 100 లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని బాలలకు గల హక్కుల కొరకు మీకు 24 గంటలు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 అందుబాటులో ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధితుడికి మొబైల్ ఫోన్లు, మొబైల్ యాక్సెసరీస్‌ను అందించిన పోలీసులు



**కల్వకుర్తి, ఆగస్టు 12 ప్రభాతవార్త:** రాజస్థాన్‌కు చెందినటువంటి రమేష్ తన హోల్‌సెల్ మొబైల్ ఫ్లను మరియు మొబైల్‌యాక్స్ సెరీస్‌ను కల్వకుర్తి పట్టణంలోని మొబైల్ దుకాణంలో ఆర్డర్‌పై అందించుటకు హైదరాబాద్ నుంచి కల్వకుర్తికి బస్సులో వచ్చి తన సామాగ్రిని మరిచిపోయి వెళ్లాడు. దీంతో రమేష్ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో వేరే వ్యక్తి తన లగేజ్‌తో పాటు రమేష్ యొక్క సామాగ్రిని తీసుకెళ్తుండగా సీసీ కెమెరాల్లో నమోదు కావడంతో అట్టి సామాగ్రిని తీసుకొని తిరిగి పోలీసులు రమేష్‌కు అప్పగించడంతో పోలీసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దీనిలో కల్వకుర్తి కానిస్టేబుల్ నజీర్ సీసీ కెమెరాలు చూసి వ్యక్తిని గుర్తించి రీకవరి వస్తువులను అందించడంలో తన యొక్క ప్రతిభను చూపడటంతో సీఐ నాగర్జున, ఎస్ఐ మాధవరెడ్డిలు నజీర్‌ను అభినందించారు.

## నేషనల్ కరాటేలో పెబ్బేర్‌కు గోల్డ్ మెడల్


విద్యార్థులకు అమౌంట్ సర్టిఫికెట్లు అందిస్తున్న మాస్టర్

**పెబ్బేర్ ఆగష్టు 12 ప్రభాతవార్త:** పెబ్బేర్ మున్సిపాలిటీకి చెందిన సుమన్ కరాటే అకాడమీ విద్యార్థులు కల్వకుర్తి రెండవ కరాటే కుంగ్ ఫు ఛాంపియన్ షిప్ పాల్గొని పథకాలు సాధించారు గణేష్ ,జోషికలు, భీష్మనాథ్, తశ్విన్ గోల్డ్ మెడల్ భవిత ధనుష్ ,పవన్ కుమార్, సిల్వర్ మెడల్ పథకాలు సాధించారు వీరికి సీనియర్ కరాటే మాస్టర్ మల్లికార్జునగౌడ్ మెడల్స్ సర్టిఫికెట్స్ అందజేసి అభినందించారు కార్యక్రమంలో మాస్టర్ పాల్గొన్నారు.

## పట్టణ బంద్‌కు ప్రతి ఒక్కరూ సహకరించాలి

### హిందూ సంఘాల ఐక్యవేదిక పేట

**నారాయణపేట టౌన్,ఆగష్టు 12 ప్రభాతవార్త :** బంగ్లాదేశ్‌లో హిందువులపై, హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ నేడు నారాయణపేట పట్టణం బంద్‌కు హిందూ సంఘాల ఐక్యవేదిక పిలుపు మేరకు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలు, హోటల్స్, షాపింగ్ మాల్స్ శాంతియుతంగా బంద్ పాటించాలని పిలుపునిచ్చారు. బంద్‌కు సహకరించి విజయవంతం చేయాలన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం


ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**కల్వకుర్తిరూరల్,ఆగస్టు12 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం తర్నిల్ గ్రామ పంచాయతీకి చెందిన ఎడ్ల వెంకటయ్య కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మృతుడి భార్య ఎడ్ల బాలమ్మ కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. భవిష్యత్తులో వారి కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని ఉప్పల వెంకటేష్ పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు తాళ్ల సురేష్‌గౌడ్, రుక్మోద్దిన్, వెంకటరత్నం, పరుశరాములు, తిరుపతయ్య, కృష్ణ, లక్ష్మయ్య, గణేష్ తదితరులు ఉన్నారు.

## ఇసుక ట్రాక్టర్‌పై కేసు నమోదు


అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్

**బిజినపల్లి,ఆగష్టు 12 ప్రభాతవార్త :** అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌పై సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్పై నాగశేఖర్‌రెడ్డి తెలిపారు. లట్టుపల్లి నుండి గంగారం గ్రామానికి ఎలాంటి అనుమతులు లేకుండా వెళ్తున్న ఇసుక ట్రాక్టర్‌ను బీట్ కానిస్టేబుల్ అడ్డుకున్నారు. మీట్యతండా నుంచి ఇసుక తరలింపు చేస్తున్నట్లు వివరించారు. ఇందుకు సంబంధించి ఎలాంటి డాక్యుమెంట్లు లేకపోవడంతో ట్రాక్టర్ డ్రైవర్ రమేష్, యజమాని అంజమ్మలపై కేసు నమోదు చేసినట్లు ఎస్పై నాగశేఖర్‌రెడ్డి తెలిపారు.

## యువకుడిపై కేసు నమోదు

బిజినపల్లి,ఆగష్టు 12 ప్రభాతవార్త : **పాలెం గ్రామంలో మైనర్** బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన యువకుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్పై నాగశేఖర్‌రెడ్డి తెలిపారు. రోడ్డుపై వెళ్తున్న సందర్భంలో బాలికను చేయిపటిన లాగడంతో పాటు మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు చెప్పారు. ఈ సంఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## ఘనంగా ఎర్రసత్యం వర్ధంతి


ఎర్రసత్యం వర్ధంతి నిర్వహిస్తున్న దృశ్యం

**నారాయణపేట టౌన్,ఆగష్టు 12 ప్రభాతవార్త :** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే కీ॥శే॥ ఎర్రసత్యం 29వ వర్ధంతి వేడుకలను సోమవారం బిసి సమాజ్, ముది రాజ్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకు న్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమం లక్ష్యంగా ముందుకు సాగారన్నారు. ఎర్రసత్యం అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడవాలన్నారు. కులాలకతీతంగా అన్ని వర్గాల వారిని ఆదుకున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు సరబ్ నాగరాజు, కొనెంగేరి హనుమంతు, భాస్కర్, కాకర్ల భీమయ్య, ఓంప్రకాష్, వెంకటయ్య, నక్క కృష్ణయ్య పాల్గొన్నారు.

## తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు తొలగించకూడదు

**ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు**

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 12 ప్రభాతవార్త :** తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగించే ప్రతిపాదన సరైన నిర్ణయం కాదని మహబూబ్‌నగర్ ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు పాలాది రామ్మోహన్ అన్నారు. సోమవారం మహబూబ్‌నగర్ కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ విజయేంద్రబోయికి వినతి పత్రం అందజేశారు. తెలుగు మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని కొట్లాడి అమరుడైన పొట్టి శ్రీరాములు ఒక ప్రాంతానికి భాషకు చెందిన వారు కాదని ఈసందర్భంగా పేర్కొన్నారు. భాషా ప్రయత్నం ఏర్పాటుకు ఆంధ్రుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఇటీవల అసెంబ్లీలో తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగించి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరును పెట్టే ఆలోచన చేయడం సరైన నిర్ణయం కాదని ఈ సందర్భంగా వినతి పత్రంలో పేర్కొన్నారు. ఏదైనా కొత్త ప్రాజెక్టు తలపెట్టి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు పెట్టాలని ఈ సందర్భంగా కోరారు. సురవరం ప్రతాపరెడ్డిని గౌరవించే క్రమంలో పొట్టి శ్రీరాములు పేర్లు తొలగించడం భావ్యం కాదని పేర్కొన్నారు.

## చట్టప్రకారం సమస్యలను పరిష్కరిస్తాం:జిల్లా ఎస్.పి

**వనపర్తి ప్రతినిధి ఆగష్టు 12,ప్రభాతవార్త:**వనపర్తి జిల్లా ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి శ్రీ రావుల గిరిధర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడ మైనది.సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 10 ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ల యొక్క ఎస్ఐ ,సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని ,పరిష్కానానికి సూచనలు చేయడం జరిగింది .ప్రజలు నిక్కయంగా ,మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి ,పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీస్ సేవల్ని వినియోగించుకుంటూ ,వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కారించుకొనేల ,పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పి శ్రీరావుల గిరిధర్ ఐపిఎస్ తెలియజేశారు .ప్రజా సమస్యలను పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలను పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

## కేజీబీవీ విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేకాధికారులు దృష్టి సారించాలి : డీఈఓ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 12 ప్రభాతవార్త:**కేజీబీవీలోని విద్యార్థినుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన వైద్య సేవలు, స్థానిక మెడికల్ ఆఫీసర్ల ద్వారా ఇప్పించాలని నాగర్‌కర్నూల్ డీఈఓ గోవిందరాజులు అన్నారు. సోమవారం డీఈఓ తన చాంబర్‌లో కేజీబీవీల ప్రత్యేకాధికారులతో విద్యార్థినుల ఆరోగ్యం, భోజనం, విద్య బోధన, ఉపాధ్యాయుల ఖాళీలు, విద్యాలయాల్లో మౌళిక సదుపాయాల వంటి అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ కేజీబీవీ విద్యాలయాల్లోని విద్యార్థినులకు ఆరోగ్య విషయంలో తక్షణ వైద్య సేవలు కల్పించాలని, వైరల్ జ్వరాలు సోకిన వారిని ప్రత్యేక గదుల్లో ఉంచి వైద్యం అందించాలని, నిత్యం ఏఎన్ఎంలు విద్యార్థినుల ఆరోగ్యంపై పరిశీలనలు, వైద్య సేవలు నిర్వహించే విధంగా ప్రత్యేకాధికారులు పర్యవేక్షించాలన్నారు. విద్యార్థినులకు వేడి తాగునీరు, వేడి భోజనం, మెను ప్రకారం అందించాలన్నారు. శుద్ధమైన తాగునీరు విద్యార్థినులకు అందించాలన్నారు. వంట సిబ్బంది పంచ సూత్రాలు పాటించేలా చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థినులతో పాటు సిబ్బంది, ఏఎన్ఎంలు కలిసి భోజనం చేయాలని సూచించారు. వర్షకాల సీజన్‌లో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. నిత్యవసర సరుకుల స్టాక్‌లు పరిశీలించాలన్నారు. పాఠశాలల్లో అవసరమైన మౌళిక సౌకర్యాలు, ఉపాధ్యాయుల ఖాళీల ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లి సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సమగ్ర శిక్ష అకౌంట్ అధికారి మధుసూదన్‌రెడ్డి, కేజీబీవీల పర్యవేక్షణ అధికారి శోభరాణి, సెక్టోరల్ అధికారి షర్ఫుద్దీన్, కేజీబీవీ ప్రత్యేకాధికారులు తదితరులు ఉన్నారు.

## ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి..

**- మహబూబ్‌నగర్ ఎస్పీ జానకీ ధరావత్ - ఎస్పీ ప్రజావాణికి 10వినతులు**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగష్టు 12, ప్రభాతవార్త :** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పోలీస్ స్టేషన్లకు వచ్చి వివిధ సమస్యలపై చేసే ఫిర్యాదులను పరిశీలించి తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేయాలని మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి ధరావత్ ఆదేశించారు. మహబూబ్‌నగర్ ఎస్పీ కార్యాలయంలో సోమవారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 10ఫిర్యాదులను స్వీకరించారు. ఆయా ఫిర్యాదులకు సంబంధించి ఆయా పోలీస్ స్టేషన్లకు ఫోన్ చేసి ఫిర్యాదులను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలు ఎలాంటి భయం లేకుండా స్వచ్ఛందంగా పోలీస్ స్టేషన్లకు వచ్చి ఫిర్యాదు చేసుకొని సేవలను వినియోగించుకోవాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీసులు కృషి చేయాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి విక్రయించినా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఫిర్యాదు చేసిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని, ఎవరికైనా సమాచారం తెలిస్తే డయల్ 100కుగాని, పోలీస్ కంట్రోల్ రూం 8712659360 నెంబర్‌కు సమాచారం అందించాలన్నారు.

## నషా ముక్త్ భారత్ కింద యువతను మాదక ద్రవ్యాల నుండి దూరంగా ఉంచాలి

**ప్రతిజ్ఞ చేస్తున్న జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్‌లు, అడిషనల్ ఎస్పీ...!**

**వనపర్తి ప్రతినిధి ఆగష్టు 12 ప్రభాతవార్త :** యువత మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నుండి దూరంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. సోమవారం జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా యువతకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. యువత చెడు అలవాటుకు దూరంగా ఉండి బాగా చదువుకొని ఉన్నత లక్ష్యాలు సాధించాలని తెలిపారు. నషా ముక్త్ భారత్ కింద యువతను మాదక ద్రవ్యాల వినియోగం నుండి దూరంగా ఉంచేందుకు సమాజంలో అందరూ కృషి చేయాలని, యువత స్వయంగా సన్మార్గంలో నడిచే విధంగా ప్రతిజ్ఞ చేయించగా జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా అధికారులు ప్రతిజ్ఞ చేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, అడిషనల్ ఎస్పీ తేజావత్ రామాదాసు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పూరి గుడిసెల వాసులకు పాలిథిన్ కవర్ల పంపిణీ

**చిన్నచింతకుంట,ఆగష్టు 12 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో గత వారంలో కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పూరి గుడిసెలు, పెంకుటిల్లపై కప్పడానికి పాలిథిన్ కవర్లు అందజేయాలని బాధితుల కోరిక మేరకు స్థానిక నాయకులు స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి దృష్టికి తీసుకురాగా బాధితులకు అందజేయాలని పాలిథిన్ కవర్లను పంపించగా వాటిని సోమవారం స్థానిక కాంగ్రెస్ నేతలు బాధిత కుటుంబాలకు పాలిథిన్ కవర్లు అందజేశారు. ముసురు వర్షాల కారణంగా తమ ఇల్లు పైకప్పు నుంచి నీరు కారుతుండడంతో ఇబ్బందులు పడ్డామని స్థానిక ఎమ్మెల్యే పాలిథిన్ కవర్లను అందజేసినందుకు బాధితులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. పంపిణీ చేసిన వారిలో మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి మహమూద్, దేవరకద్ర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గంజి బాలరాజు, ఎస్.శేఖర్, గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శి జి. ప్రతాప్, ఎస్. అశోక్, గౌస్, ప్రవీణ్, హరీష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్క్ అడ్జస్ట్‌మెంట్ పూర్తి చేయాలి

**ప్రతి పాఠశాలలో న్యూట్రి గార్డెన్ నిర్వహించాలి.. ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేయాలి**

**ఉత్తమ ఉపాధ్యాయుల ప్రతిపాదనలు పంపాలి.. జిల్లా విద్యాశాఖ సమీక్షలో డీఈఓ రవిందర్**

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 12 ప్రభాతవార్త :** జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్ కార్యాలయంలో మహబూబ్‌నగర్ జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు మండల నోడల్ అధికారులకు సమావేశం నిర్వహించారు. సమావేశంలో అనేక అంశాలపై సమీక్ష చేశారు. ఈసందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్ మాట్లాడుతూ రేపటికల్లా జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులకు సంబంధించిన వర్క్ అడ్జస్ట్‌మెంట్ పూర్తి చేయాలని సూచించారు.అన్ని



సమావేశంలో మాట్లాడుతున్న డీఈఓ రవిందర్

పాఠశాలల్లో న్యూట్రి గార్డెన్స్ నిర్వహించాలని అందులో ఖచ్చితంగా మునగ, నిమ్మ, కరివేపాకు, ఔషధ మొక్కలను పెంచాలని, వన మహోత్సవం ద్వారా ఆయాపాఠశాలలకు ఇచ్చిన టార్గెట్లను పూర్తి చేయాలని సూచించారు. నాటిన ప్రతి మొక్కను జియో టాగింగ్ చేయాలన్నారు. మధ్యాహ్నం భోజనం బిల్లులను వెంటనే సబ్మిట్ చేయాలని, విద్యార్థులందరికి ప్రతిరోజు తీసుకోవాలన్నారు. ఇన్స్‌పూర్ కోసం ప్రతి ఉన్నత పాఠశాల నుండి 5 ప్రాజెక్టులను ప్రాథమికోన్నత పాఠశాలలు కనీసం మూడు ప్రాజెక్టులను తయారు చేయాలని తెలిపారు. జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ప్రతి మండలం నుండి మూడు ఉత్తమ ఉపాధ్యాయ ప్రతిపాదనలను పంపించాలన్నారు. సమావేశంలో సమగ్ర శిక్ష సిఎంఓ డా. బాలుయాదవ్ బైకాని, ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్, ఎఫ్ఏఓ యాదగిరి, అన్ని మండలాల విద్యాశాఖ అధికారులు, అన్ని మండలాల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను వారం రోజుల్లో పరిష్కరించాలి...

**-జిల్లా అధికారులు వారంలో ఒక పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేయాలి**

**-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 12 ప్రభాతవార్త:** ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తుల పరిష్కారానికి జిల్లా అధికారులు అత్యంత ప్రాధాన్యతనిచ్చి వారం రోజుల్లో పరిష్కరించాలని, ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ వసతి గృహాల్లో మౌళిక వసతులను పర్యవేక్షించి విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశపు హాల్‌లో సోమవారం అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వచ్చిన ధరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణిలో ఇచ్చిన ధరఖాస్తుల పరిష్కారానికి ఆయా శాఖల అధికారులకు పంపిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న ప్రజావాణి


ఫిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

నుంచి కూడా జిల్లాకు సంబంధించిన ధరకాస్తులు 401 వచ్చినట్లు, అందులో 394 ధరఖాస్తులు ఇప్పటి వరకు పరిష్కారం కాగా 7 ధరకాస్తులు ఇంకా పెండింగ్‌లోఉన్నాయన్నారు. జిల్లా స్థాయి ప్రజావాణి ద్వారా వివిధ శాఖలకు చెందిన 149 ధరఖాస్తులకు గాను 52 పరిష్కారం కాగా 97 ప్రజావాణి ధరకాస్తులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, రెవెన్యూ భూ సమస్యలకు సంబంధించి 213 ధరఖాస్తులు రాగా 160 ధరఖాస్తులు ఇప్పటి వరకు పరిష్కరించగా ఇంకా 53 ధరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా జిల్లా స్థాయి అధికారులందరు వారానికొకసారి పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, బీసీ, గిరిజన సంక్షేమ శాఖ, కేజీబీవీ, మైనార్టీ సంక్షేమ శాఖ, గురుకులాలు, మండల, జిల్లా పరిషత్ పాఠశాలలు, మోడల్ పాఠశాలలు, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలను అధికారులందరు వారంలో ఒకసారి తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న మౌళిక వసతులను పర్యవేక్షించి ఎక్కడైన లోపాలుంటే వాటిని సరిదిద్దేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్టోర్ రూంలలో నిల్వ ఉండే బియ్యం, పప్పు దినుసులు, వంట నూనె తదితర సరకుల నాణ్యతను అధికారులు తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కే.సీతారామారావు, పీడీ డీఆర్డీఏ చిన్న ఓబులేష్, కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్, ఆయా శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# అబద్ధపు హామీల్లో కాంగ్రెస్ నెంబర్ వన్

**- వీళ్లకు చేతకాదు మేం చేస్తామంటూ చేయనివ్వరు..**

**- కేసీఆర్ బాటలోనే రేవంత్‌రెడ్డి..**

**- కేంద్ర రాష్ట్రానికి నిధులు ఇవ్వడంలేదనేది అబద్ధం**

**- మీడియా సమావేశంలో ఎంపీ డీకే అరుణ**



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ డీకే అరుణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగష్టు 12, ప్రభాతవార్త:** అబద్ధపు హామీలు, అంకెల గారడీతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ మోసం చేస్తుందని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ఆరోపించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇచ్చిన ప్రతి హామీలో కోత పెడుతున్న కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలని, రైతుభరోసాతోపాటు ఇతర హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం నుంచి వస్తున్న నిధులతో రాష్ట్రంలో ప్రతి అభివృద్ధి జరుగుతుందన్నారు. రాష్ట్ర బడ్జెట్ అంకెల గారడీ తప్పా ఏమీలేదని ఎద్దేవా చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కేటాయింపులు , ఖర్చులపై కాగ్ నివేదికలో ఏం జరిగిందో అందరూ చూశామని, ఇప్పుడు కాంగ్రెస్ కేటాయింపులతో జబ్బలు చర్చుకుంటున్నారు..కానీ ఖర్చు పెట్టినప్పుడు చూద్దామన్నారు. రైతు భరోసా ఇప్పటికీ ఇవ్వలేదని, 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని జాబ్ క్యాలెండర్‌లో ఎన్ని జాబ్‌లు వేస్తారో లెక్క చెప్పలేదని ఇలా చెప్పుకుంటూ పోతే ఏ హామీ సక్రమంగా అమలు చేసిందో చెప్పాలన్నారు. కేంద్రం ఏం ఇవ్వలేదని అనడం సరికాదని, గతంలో కేసీఆర్ కేంద్రంపై విమర్శలు చేసి ఎక్కడికి వెళ్లారో చూశామని, ఇప్పుడు కూడా అంతే అని విమర్శించారు. రాబోయే ఐదేండ్లలో 4కోట్ల ఇండ్లు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. హైదరాబాద్-బెంగళూరు గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మింబోతున్నట్లు వెల్లడించారు. నారాయణపేట, గద్వాలకు మెడికల్ కళాశాలలు అనుమతులు ఇచ్చామన్నారు. కేంద్రం నుంచి ఏం కావాలో అవి తప్పకుండా తీసుకొస్తామని, ఇప్పటికే బ్లాక్‌స్పాట్‌లు గుర్తించి ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. సీఎం విదేశాల్లో టూర్‌లో అయితే చేస్తున్నారు కానీ ఎన్ని పెట్టుబడులు వస్తాయో, ఎన్ని కంపెనీలు వస్తాయో చూద్దామంటూ చెప్పారు. రాష్ట్రంలో ఏ పథకం అమలుకు ఎంత ఖర్చు అవుతుందో కేంద్రానికి ప్రతిపాదనలు పంపాలని కోరారు. కేంద్రం విడుదల చేసిన నిధులను గ్రామపంచాయతీల్లో బకాయిలు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్‌రెడ్డి, పద్మజారెడ్డి, సాహితీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ వాహనాల డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలి

**డాక్టర్ శ్రీనివాస్ పుప్పాల డిప్యూటీ కమిషనర్ .. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి ప్రతినిధి ఆగష్టు 12 ప్రభాతవార్త:**పోలీస్ వాహనాల డ్రైవర్లు నిత్యం అప్రమత్తతో ఉండాలని డ్రైవింగ్ చేసేటప్పుడు డ్రైవింగ్‌పైనే దృష్టి ఉండాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరధర్ పేర్కొన్నారు.సోమవారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయం నందు వనపర్తి జిల్లా పరిధిలోని పోలీస్ వాహనాల డ్రైవర్లకు డాక్టర్ శ్రీనివాస్ పుప్పాల డిప్యూటీ కమిషనర్ హన్మకొండ (ఆర్టిఏ) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు .డాక్టర్ శ్రీనివాస్ పోలీసు వాహన డ్రైవర్లకు పలు సూచనలు చేశారు .ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డ్రైవర్లు తమ వాహనాలను సొంత వాహనవలె మంచి కండీషన్‌లో ఉంచుకోవాలని ఎప్పటికప్పుడు



వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న డాక్టర్ శ్రీనివాస్ పుప్పాల డిప్యూటీ కమిషనర్

సర్వీసింగ్ ఇంజన్ ఆయిల్ ,టైర్ల నిర్వహణ చూడాలన్నారు.ప్రతిఏటా రోడ్డు ప్రమాదాలతో లక్షల మంది మరణిస్తున్నారని ,4 లక్షల మంది క్షతగాత్రులు అవుతున్నారన్నారు ప్రతి నిమిషం ఒక ప్రమాదం జరుగుతుందన్నారు .డ్రైవర్ల చిన్న నిరక్ష్యం వల్ల ప్రమాదాలకు గురైన వారి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితికి తీసుకువస్తుందన్నారు .డ్రైవింగ్ చేసేటప్పుడు అలర్ట్‌గా ఉండాలని పరిసరాలకు నిశితంగా గమనిస్తూ ముందుకు వెళ్లాలన్నారు.విశ్రాంతి సమయం వృథా చేయకుండా విశ్రాంతి తీసుకోవాలని ,విశ్రాంతి తీసుకోకుండా వాహనాలు నడిపితే ఇబ్బందులు తలెత్తుతాయన్నారు డ్రైవర్ల భావోద్వేగాలన్నీ వాహనాలు ఎక్కే వరకే ఉండాలని ,డ్రైవింగ్ సీట్లో కూర్చున్నాక పూర్తిస్థాయిలో డ్రైవింగ్‌పైనే దృష్టి ఉంచాలన్నారు.వాహనాలు నడిపేటప్పుడు సెల్‌ఫోన్లు మాట్లాడం ,ట్రాఫిక్ రూల్స్‌ను అతిక్రమించడం చేయవద్దన్నారు.డ్రైవర్లు సీటు బెల్ట్ ధరించడమేకాకుండా వాహంలో కూర్చున్న అధికారులు కూడా తప్పనిసరిగా సీటు బెల్ట్ ధరించేలా చొరవ చూపాలన్నారు ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా పోలీస్ ప్రతిష్టకు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ,ఏదైనా ఆరోగ్య కుటుంబ సమస్యలు ఉన్నప్పుడు అధికారులకు తెలియజేయాలన్నారు ఇట్టి కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శ్రీ రామదాసు ఎంటిఓ శ్రీనివాస్ వనపర్తి సీఐ నాగభూషణం సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న మట్టి రవాణాను ఆపాలి

**అయిజ ఆగష్టు 12 ప్రభాతవార్త :** మండల పరిధిలోని బింగు దొడ్డి చెరువు నుండి సిక్స్‌లైన్ కాంట్రాక్టర్లు అక్రమంగా తరలిస్తున్న మట్టి రవాణాను ఆపాలని అయిజ మండల కేంద్రానికి చెందిన మత్స్యకార సంఘం నాయకులు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలాచారి, ఆర్.డి.ఎస్. మాజీ నీటి సంఘం అధ్యక్షులు తానగల సీతారామ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అడ్వకేట్ మధు కుమార్ ఆధ్వర్యంలో సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాస్టర్ షేక్షావలి ఆచారి, మత్స్యసహకార సంఘం అధ్యక్షుడు దరిశెల్లి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా భారత్ మాల సిక్స్ లైన్ కాంట్రాక్టర్లు ఏలాంటి


జిల్లా కలెక్టర్ కు విన్నవించిన మత్స్యకారులు

అనుమతులు పొందకుండా బింగి దొడ్డి చెరువు నుండి పై ఒండ్రు మట్టిని తొలగించి 50 అడుగుల లోతుల్లో మొరము త్రవ్వి సిక్స్ లైన్ కు తరలిస్తున్నారు. ఇట్టి విషయం పై సంబంధిత ఇరిగేషన్, మైనింగ్ అధికారులను సంప్రదిస్తే ఎలాంటి అనుమతులు మా నుండి పొందలేదని అధికారులు చెప్పారన్నారు. 1984 నుండి ఈ చెరువులో అయిజ పట్టణానికి చెందిన మత్స్యకారులు చేప పిల్లలను వదిలి వాటిని పెంచి చిరు వ్యాపారంతో కుటుంబాలను నడుపుకునేవారు. ఇవాళ సిక్స్ లైన్ కాంట్రాక్టర్లు 50 అడుగుల లోతు మట్టిని తీయడంతో చేపలను వదిలే అవకాశం లేక దాదాపు 500 కుటుంబాల రోడ్డున పడే దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ కాకతీయ చట్టం కింద మూడు అడుగుల లోతు కంటే ఎక్కువ తీయకూడని అవకాశం ఉంటది కానీ దాదాపు 50 అడుగుల లోతుల్లో మట్టిని తీసి అక్రమ చర్యలకు పాల్పన్నారని భారత్ మాల కాంట్రాక్టర్ల పై విరుచుకుపడ్డారు. వీళ్ళ లక్షల మెట్రిక్ టన్నుల మట్టిని అక్రమంగా తరలించరని అదేవిధంగా వడ్డేపల్లి మండలం తనగల గట్టు విషయంలో నూ తక్కుల పరిమిషన్ తీసుకోని వేల టన్నుల మెట్రిక్ టన్నుల మట్టిని తరలించి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆవేదని వ్యక్తం చేశారు. ఈ అక్రమాలకు పాల్పడిన కాంట్రాక్టర్ల పై అధికారులు చర్యలు చేపట్టి రోడ్డున పడ్డ 500 మత్స్యకార కుటుంబాలని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఎస్ మాజీ చైర్మన్ తనగల సీతారామ రెడ్డి, ఐజ పట్టణ అధ్యక్షులు మాస్టర్ మధు కుమార్ మత్స్యకార సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ పునరుద్ధరణ అయ్యే వరకు విశ్రమించేది లేదు

**టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మాజీ కోశాధికారి ఎన్. కిష్టయ్య**

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 12 ప్రభాతవార్త :** పెన్షన్ భిక్ష కాదు ఉద్యోగి హక్కు నూతన పెన్షన్ విధానం అప్రజాస్వామికమని దేశ వ్యాప్తంగా పిఎఫ్ఆర్‌డిఎ చట్టాన్ని రద్దు చేయాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మాజీ కోశాధికారి ఎన్. కిష్టయ్య డిమాండ్ చేశారు. స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిఎఫ్ఐ) 25వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని యుటిఎఫ్ కార్యాలయం వద్ద ఎస్‌టిఎఫ్ఐ ఉద్యమ పతాకావిష్కరణ చేశారు. విద్యా రంగంలో దేశవ్యాప్త సమస్యలపై చారిత్రాత్మకంగా ఏర్పడి జాతీయస్థాయి ఉద్యమాలను సమర్థవంతంగా నిర్వహిస్తుందని


పతాకావిష్కరణ చేస్తున్న యుటిఎఫ్ సభ్యులు

అన్నారు. దేశ వ్యాప్తంగా విద్యకు కేంద్రంలో 10 శాతం బడ్జెట్ కేటాయించాలని, రాష్ట్ర జాబితాలో ఉన్న విద్యను కేంద్రం హైజాక్ చేస్తుందని విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని, ప్రభుత్వ రంగంలోని విద్య ఉండాలని విద్య వ్యాపారాన్ని అరికట్టాలని అన్నారు. ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్. వెంకటేష్, కె.రవికుమార్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం తన హామీ మేరకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని (సిపిఎస్) రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆదాయపు పన్ను మినహాయింపులో ఉద్యోగులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆదాయపు పన్ను స్లాబ్‌లకు 10 లక్షలకు పెంచాలని, నూతన విద్యా విధానాన్ని పున: సమీక్షించాల, కార్పోరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్. వెంకటేష్, కె. రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు పి.ఉమాదేవి, ఆర్. నర్సింలు, జిల్లా కోశాధికారి వి.భాస్కర్, జిల్లా కార్యదర్శులు కనకమ్మ, హేమంత్‌కుమార్, కిష్యానాయక్, శివరాజ్, సీనియర్ నాయకులు సంపత్‌కుమార్, జిల్లా కమిటి సభ్యులు శంకర్, ఖాదరయ్య,జయంతి, అక్తర్ హుస్సేన్, వెంకటయ్య, నరేష్ పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌కు ఘన సన్మానం

**కొత్తకోట ఆగష్టు 12 ప్రభాతవార్త:**మదనాపురం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన పల్లెపాగు ప్రశాంత్‌ను సాంఘిక సంక్షేమ వసతి గృహ అధికారి బెనర్జి దంపతులు కలిసి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.

## పేటలో టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు

**రూ. 17 వేల గుట్కాలు పట్టివేత : ఎస్పై వెంకటేశ్వర్లు**

**నారాయణపేట టౌన్,ఆగష్టు 12 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తా ఏరియాలో యూసుఫ్ తాజ్‌కి చెందిన ఐబి కిరాణా షాపులో అక్రమంగా గుట్కాలు నిల్వ ఉంచి ప్రజలకు అమ్ముతున్నారన్న పక్కా సమాచారంతో టాస్క్‌ఫోర్స్, నారాయణపేట పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి రూ.17 వేల విలువ గల ప్రభుత్వ నిషేధిత అంబ్, జర్దా గుట్కా ప్యాకెట్లను పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించి యూసుఫ్ తాజ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు రవాణా చేసిన, ప్రజలకు అమ్మిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## మక్తల్ బంద్ ప్రశాంతం

**మక్తల్,ఆగష్టు 12 ప్రభాతవార్త :** బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న హింసాకాండను నిరసిస్తూ హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మక్తల్ బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా మక్తల్ పట్టణంలో వ్యాపార సముదాయాలు స్వచ్ఛంద బంద్ పాటించాయి. పట్టణంలోని నల్లజానమ్మ ఆలయం నుంచి పట్టణ ప్రధాన వీధుల గుండా వందలాది మంది హిందువులు పాఠశాల విద్యా ర్థులతో కలిసి శాంతియుత ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక బస్టాండ్ ముందు 167వ జాతీయ రహదారిపై బైఠా యించి, సేవ్ హిందూస్, సేవ్ బంగ్లాదేశ్ నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో మక్తల్ హిందూ ఐక్యవేదిక సభ్యులు ఆడెం శ్రీనివాసులు, కర్ని స్వామి, రాజశేఖర్‌రెడ్డి, చీరాల రామ్ మాధవ్,ఆర్.మంజునాథ్, బి. నీలవర్ధన్‌రెడ్డి, వంశీ, వినయ్, కృష్ణమూర్తి, భీమేష్, విజయ్‌కృష్ణ, ఎం.మూర్తి పాల్గొన్నారు.

## పాఠశాలలకు వాటర్ ట్యాంక్‌ల వితరణ...

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 12 ప్రభాతవార్త:** తాడూర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల, ప్రైమరీ పాఠశాల, మేడిపూర్ ఉన్నత పాఠశాలలకు నాగర్‌కర్నూల్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో 300ల లీటర్ల వాటర్ ట్యాంకులను వితరణ చేవారు. లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్ రాధకృష్ణ చేతుల మీదుగా పాఠశాలలోని విద్యార్థులకు వాటర్ నిల్వ ఉంచుకునేందుకు సౌలభ్యంగా ఉండేందుకు వాటర్ ట్యాంక్‌లను వితరణ చేశారు. ఈ సందర్భంగా మాజీ గవర్నర్ మాట్లాడుతూ పాఠశాలల ఉపాధ్యాయుల కోరిక మేరకు విద్యార్థులకు వాటర్ ట్యాంకులను అందించామన్నారు.ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఇస్తూ నాగర్‌కర్నూల్ ప్రాంతంలోని అన్ని పాఠశాలలకు అదే విధంగా అందిస్తామన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు రాధారెడ్డి, కార్యదర్శి వాస లక్ష్మి, మాజీ అధ్యక్షులు దొడ్ల రాజవర్ధన్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, ప్రేమ్‌కుమార్‌రెడ్డిలు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అనిల్‌కుమార్‌రెడ్డి, రమేష్, సురేష్, వెంకటేష్, పద్మాలయ, రాంమోహన్‌లు తదితరులు ఉన్నారు.

## అయ్యవారిపల్లి తండాలో తీజ్ ఉత్సవాలు

**ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి**

**ఉప్పునుంతల,ఆగష్టు 12 ప్రభాతవార్త :** మండలంలోని అయ్యవారిపల్లి తండాలో సోమవారం జరిగిన తీజ్ ఉత్సవాల్లో అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ సతీమణి, సిబిఎం ట్రస్టు ఛైర్‌పర్సన్ డా. చిక్కుడు అనురాధ పాల్గొన్నారు. తీజ్ ఉత్సవాల్లో భాగంగా గిరిజన సాంస్కృతిక కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. ఆమెతో పాటు మాజీ సర్పంచ్ ఊర్మిళ యాదవ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లెల జగత్‌రెడ్డి, అచ్చంపేట మాజీ ఎంపిపి రామనాథం, మాజీ ఎంపిటిసి బూరం మల్లేష్, పాండు, భరత్, రాజు, వాల్యా, బాలు, స్థానిక నాయకులు నరేందర్‌రెడ్డి, గిరిజన మహిళలు, గిరిజన సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేరళ వరద బాధితుల కోసం విరాళాల సేకరణ

**నారాయణపేట టౌన్,ఆగష్టు 12 ప్రభాతవార్త :** కేరళ రాష్ట్రంలోని వాయినాడ్ జిల్లాలో వరదల్లో సర్వం కోల్పోయిన వారిని ఆదుకోవాలని మనకు తోచిన సహకారం అందించాలని సిపిఎం మండల కార్యదర్శి గోపాల్ ప్రజలను కోరారు. సోమవారం దామరగిద్ద మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వరద బాధితులకు రూ.7380ల విరాళాలు సేకరించి పంపడం జరిగింది. సిపిఎం మండల నాయకులు జోషి, శివకుమార్, రామకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మోహన్, పెద్దింటి అశోక్, నర్సింలు, కనకప్ప, వెంకటప్పతోపాటు తదితరులు ఉన్నారు.

## ఉద్యమంలో బాలగంగాధర్ పాత్ర మరువలేనిది...

**కల్వకుర్తి,ఆగస్టు12 ప్రభాతవార్త:**హర్ ఘర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు బోడ నరసింహ ఆధ్వర్యంలో సోమవారం తిలక్‌నగర్ కాలనీలో ఉన్న బాల గంగాధర్ తిలక్ విగ్రహన్ని శుభ్రపరిచి పూలమాలలు వేసి నివా ళులర్పించారు.



ఈ సందర్భంగా హర్ ఘర్ తిరంగ కార్యక్రమం జిల్లా కన్వీనర్ నీరుకంటి రాఘవేందర్‌గౌడ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో బాలగంగాధర్ పాత్ర మరువలేనిదన్నా రు. భారతప్రధా ని మోడీ పిలుపుమేరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండాలను ఎగురవేసి దేశభక్తిని పెంపొందించుకోవాలన్నారు. ఆగస్టు 15 వరకు జాతీయ జెండా పండుగ పేరుతో ప్రత్యేక కార్యక్రమాలను బీజేపీ పార్టీ రూపొందించిందన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిలర్ సభ్యులు మొగిలి దుర్గప్రసాద్, నాయకులు రవిగౌడ్, సురేందర్‌గౌడ్, బృంగి వివేకానంద, నరేష్‌గౌడ్, నరేష్‌చారి, సాయి తదితరులు ఉన్నారు.